News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :251 | ఖమ్మం | బుధవారం, అక్టోబర్ 14, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# అడుగంటిన భూగర్భజలాలు

- నీళ్లు లేక ఎండుతున్న పంటలకు ట్యాంకర్లతో నీరు
- తిమ్మారెడ్డిగూడ రైతుల అవస్థలు
- రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రమవుతోంది
- వర్షాలు పడకపోవడంతో పాటు ఉన్న భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో రైతులు పంటలను బతికించుకునేందుకు ట్యాంకర్లను తెప్పించుకునే దుస్థితి ఏర్పడింది.



హైదరాబాద్

వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో వరి పంటను కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నాడు. పొలంలో నీరు లేక వరి పంట ఎండిపోతుండటంతో ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించి పంటకు అందిస్తున్నారు. రోజుకు రూ.1,000 అద్దె చెల్లిస్తూ పంటను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్న రైతుల పరిస్థితి అన్నదాతల కష్టాలకు అద్దం పడుతోంది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం తిమ్మారెడ్డిగూడ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రాజు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భజలాలు తగ్గిపోయితున్నాయి. దాంతో బోరుబావుల్లో నీటి మట్టం పడిపోవడంతో సకాలంలో నీరు అందడం లేదు. దీనికి తోడు విద్యుత్ సరఫరా కూడా సక్రమంగా లేకపోవడంతో పంటకు నీరు పెట్టలేని పరిస్థితి నెలకొంది. పంటకు నీరు అందక ఎండిపోతుండటంతో ట్యాంకర్లను ఆశ్రయించాల్సి వస్తుందని తెలిపాడు. గత వారం రోజులుగా రోజుకు 10 నుంచి 15 ట్యాంకర్ల నీటిని పొలానికి - మిగతా 3లో



## దేశ ప్రజలంతా మోదీ, ఎన్డీఏ వైపే

- వరుసగా నాలుగోసారీ కాంగ్రెస్ ఓడిపోవడం ఖాయం
- రాష్ట్రాలు, ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు వరుస ఓటములు తప్పట్లేదని అమిత్ షా
- గుజరాత్, బంగాల్, తమిళనాడు, యూపీలో కాంగ్రెస్ దారుణ పరాజయం పొందింది
- ఈ ఓటములకు ఎన్నికల సంఘాన్ని నిందించవద్దు

## రెండు ఎమ్మెల్సీ స్థానాలు

# గెలవాల్సిందే

- నేతలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- దిల్లీలోని రేవంత్ రెడ్డి నివాసంలో నేతలతో సమీక్ష సమావేశం
- గంటకుపైగా కొనసాగిన సమావేశంలో వివిధ అంశాలు చర్చకు వచ్చాయి.
- గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలను తేలికగా తీసుకోవద్దు
- రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల గెలుపే లక్ష్యంగా పని చేయాలి
- మంత్రులకు, ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లు దిశానిర్దేశం
- ఎవరి పరిధిలో వాళ్లు గట్టిగా పని చేయాలి
- పట్టభద్రుల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న కరవు, విద్యుత్ కొరత, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు తదితర అంశాలపై నేతలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. దిల్లీలోని రేవంత్ రెడ్డి నివాసంలో నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దిల్లీలో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం, పీసీసీ అధ్యక్షుడు సమావేశమయ్యారు. గంటకుపైగా కొనసాగిన సమావేశంలో వివిధ అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సమావేశంలో మంత్రులు, ఎమెల్యేలు సైతం పాల్గొన్నారు. గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలను తేలికగా తీసుకోవద్దని, రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల గెలుపే లక్ష్యంగా పని చేయాలని మంత్రులకు, ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లు దిశానిర్దేశం చేశారు. ఎవరి పరిధిలో వాళ్లు గట్టిగా పని చేయాలని, పట్టభద్రుల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని సీఎం స్పష్టం చేశారు. ఓటర్ల నమోదు - మిగతా 3లో

## శబరిమలలో ఫొటోగ్రఫీ, డ్రోన్లపై బ్యాన్

- రోడ్ల పక్కన వంటపైనా నిషేధం
- శబరిమల మండల-మకరవిళక్కు సీజన్ నేపథ్యంలో కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, డ్రోన్లపై నిషేధంతో పాటు మాంసాహారం, హోటళ్లపైనా ఆంక్షలు విధించింది.
- సన్నిధానంలోని నలంబలం లోపల భక్తులు విచ్చలవిడిగా కెమెరాలు, మొబైల్ ఫోన్లు ఉపయోగించడం వల్ల దర్శనానికి తీవ్ర ఆటంకం



# స్వరాష్ట్రానికి కాంగ్రెస్ నేతలు

- ముగిసిన టీ కాంగ్రెస్ నేతల దిల్లీ పర్యటన..
- హైదరాబాద్‌కు బయలుదేరిన సీఎం రేవంత్ రెడ్డి
- 'మార్చ్ ఫర్ డెమొక్రసీ' నిరసన ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నేతలు..
- ఇండీ కూటమి సమావేశం అనంతరం స్వరాష్ట్రానికి పయనం
- 'మార్చ్ ఫర్ డెమొక్రసీ' ర్యాలీలో పాల్గొన్న నేతలు



హైదరాబాద్/దిల్లీ

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల దిల్లీ పర్యటన ముగిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం రాత్రి హైదరాబాద్‌కు బయలుదేరారు. రాత్రి 8 గంటల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి, రోహిన్ రెడ్డిలు దిల్లీ నుంచి బయలుదేరినట్లు సమాచారం. ఏఐసీసీ పిలుపు మేరకు ఆదివారం దిల్లీకి వెళ్లిన తెలంగాణ కాంగ్రెస్ నేతలు మూడు రోజుల పర్యటన అనంతరం స్వరాష్ట్రానికి తిరుగు ప్రయాణమయ్యారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, డీసీసీ అధ్యక్షులతో పాటు మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, యువజన - మిగతా 3లో



## లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమే

- చైనా వాదనలకు భారత్ స్ట్రాంగ్ కౌంటర్
- లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమేనని భారత్ మరోసారి స్పష్టం చేసింది
- చైనా వైపు నుంచి ఎన్ని తిరస్కరణలు వచ్చినా ఆ వాస్తవాన్ని మార్చలేవని గట్టిగా సమాధానం ఇచ్చింది.
- "భారత్ తీసుకున్న ఈ చర్య చట్టవిరుద్ధం
- చైనా- భారత్ సరిహద్దులోని పశ్చిమ భాగం చైనాకు చెందినది అనే వాస్తవాన్ని ఇది మార్చదు.

## గ్రీన్‌ఫీల్డ్ హైవేకు

# గ్రీన్ సిగ్నల్



- ఎల్బీనగర్ - హయత్‌నగర్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు ఆమోదం
- కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ శంకుస్థాపన ప్రతిపాదనకు ఆమోదముద్ర పడింది.
- అలాగే పర్వతమాల పథకం ద్వారా తెలంగాణకు 5 రోప్ వేలకు ఆమోదం
- ఇండియన్ రోడ్ కాంగ్రెస్‌కు ఆహ్వానం

హైదరాబాద్

రాష్ట్రంలో చేపట్టనున్న కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. దిల్లీలో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి కేంద్ర మంత్రి గడ్కరీతో భేటీ అయ్యారు. ఈ భేటీలో ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు కేంద్ర మంత్రి ఆమోదం తెలిపారు. అలాగే కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ శంకుస్థాపన ప్రతిపాదనకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మాణం వల్ల జాతీయ రహదారి 167పై తెలంగాణ నుంచి ఏపీకి అనుసంధానం జరిగి, రవాణా - మిగతా 3లో



## దేశ ప్రజలంతా మాతో ఉన్నారు

- జ్ఞానేశ్ రాజీనామా చేసే వరకు నిరసనలు: రాహుల్
- రాహుల్ గాంధీ నివాసంలో 'ఇండీ' కూటమి నేతలు, విద్యార్థి, పౌర సంఘాల ప్రతినిధులకు తేనీటి విందు ఏర్పాటు
- "మేమంతా ఇక్కడ ఏకతాటిపై, ఒక్కటిగా నిలబడి ఉన్నాం
- నేను సోమవారం చెప్పినట్లు సమాంతరంగా నిరసనలు ఏమీ లేవు

# స్వరాష్ట్రానికి కాంగ్రెస్ నేతలు

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ నాయకులు సైతం హైదరాబాద్‌కు చేరుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. దిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. పార్టీ అగ్రనేతల పిలుపు మేరకు దిల్లీకి చేరుకున్న రాష్ట్ర నాయకులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై రాజకీయంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఇండీ కూటమి చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో తెలంగాణ కాంగ్రెస్ నేతలు పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది.



### 'మార్చ్ ఫర్ డెమోక్రసీ' ర్యాలీలో పాల్గొన్న నేతలు

దేశంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై విపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో దిల్లీలో నిర్వహించిన 'మార్చ్ ఫర్ డెమోక్రసీ' నిరసన ర్యాలీలో పాల్గొనేందుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు దిల్లీకి వెళ్లారు. ఇండీ కూటమి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో ముఖ్యమంత్రితో పాటు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభావం చూపకుండా చూడాలన్న డిమాండ్‌తో విపక్షాలు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన ఇండీ కూటమి నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో దిల్లీలోని నిరసన ప్రదర్శన రాజకీయంగా ప్రాధాన్యం పొందింది.

### పోలీసు బారికేడ్లను దాటిన నిరసనకారులు

ర్యాలీ సందర్భంగా దిల్లీలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఐదు అంచెల భద్రతా వలయం ఏర్పాటు చేసినప్పటికీ నిరసనకారులు ముందుకు సాగుతూ రెండు పోలీసు బారికేడ్లను దాటినట్లు సమాచారం. దీంతో అక్కడి పరిస్థితులు ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారాయి. అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న పోలీసులు నిరసనకారులను అడ్డుకునేందుకు లాఠీలను ప్రయోగించారు.

ఈ క్రమంలో ఆందోళనలో పాల్గొన్న ఇండీ కూటమి నాయకులు, కార్యకర్తలు చెల్లాచెదురయ్యారు. కొందరు పరుగులు తీస్తూ కిందపడగా, తొక్కిసలాట వంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. గందరగోళంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కిందపడిపోయారు. కొంతమందికి ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవడంతో వారిని హుటాహుటిన ఆసుపత్రులకు తరలించినట్లు సమాచారం. పోలీసుల చర్యలతో నిరసన ప్రాంగణంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

### సోమవారం ర్యాలీ ముగిసినా దిల్లీలోనే నేతలు

సోమవారం దిల్లీలో నిరసన ర్యాలీ ముగిసిన అనంతరం తెలంగాణ కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌కు తిరిగి వచ్చేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకులంతా దిల్లీలోనే ఉండిపోయారు. దీంతో వారి తిరుగు ప్రయాణం వాయిదా పడింది.

మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నివాసంలో ఇండీ కూటమి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశం ముగిసిన అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల తిరుగు ప్రయాణంపై స్పష్టత వచ్చినట్లు సమాచారం. దీంతో మూడు రోజులుగా దిల్లీలో ఉన్న నాయకులు మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు విడతలవారీగా హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

### పార్టీ కార్యక్రమాల అనంతరం స్వరాష్ట్రానికి

ఏఐసీసీ పిలుపుతో దిల్లీకి వెళ్లిన తెలంగాణ కాంగ్రెస్ నేతలు పార్టీ అగ్రనేతలతో సమావేశాలు, నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం తిరుగు ప్రయాణమయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం రాత్రి బయలుదేరడంతో రాష్ట్ర నాయకుల పర్యటన ముగింపు దశకు చేరుకుంది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ విభాగాల నాయకులు కూడా హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. మొత్తంగా ఓటర్ల జాబితా సవరణ అంశంపై ఇండీ కూటమి నిర్వహించిన నిరసన ర్యాలీ, పోలీసుల భద్రతా ఏర్పాట్లు, బారికేడ్ల వద్ద చోటుచేసుకున్న ఉద్రిక్తతలతో తెలంగాణ కాంగ్రెస్ నేతల దిల్లీ పర్యటన రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. మూడు రోజుల పర్యటన ముగియడంతో రాష్ట్ర నాయకత్వం తిరిగి తెలంగాణకు చేరుకోనుంది.

# హైదరాబాద్ రవాణా ముఖచిత్రంలో భారీ మార్పులు!

**హైదరాబాద్ :** మెట్రో నగరాలలో ట్రాఫిక్ రద్దీ పెద్ద సమస్యగా మారింది. నగరాల సుందరీకరణ, ప్రయాణ సౌలభ్యం కోసం ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాయి. అయితే.. క్షేత్రస్థాయి పరిస్థితులు, వ్యయ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలు కొన్ని ప్రాజెక్టులకు ఇబ్బందికరంగా మారుతున్నాయి. తాజాగా హైదరాబాద్ లో అత్యంత రద్దీ ప్రాంతమైన కేబీఆర్ పార్క్ పరిసరాల్లో చేపట్టాల్సిన ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణ ప్రణాళికలో జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ పలు మార్పులు చేసింది. గతంలో ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం, కేబీఆర్ పార్క్ చుట్టూ దాదాపు రూ.1,090 కోట్ల వ్యయంతో ఏడు అండర్‌పాస్‌లు, ఏడు ఫ్లైఓవర్లను నిర్మించాలని నిర్ణయించారు. అయితే.. నగరంలో మారుతున్న ట్రాఫిక్ అవసరాలు, స్థానిక భౌగోళిక పరిస్థితులు, వ్యయ నియంత్రణను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టుల రూపురేఖలను పూర్తిగా మార్చేశారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్ జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. కొత్త ప్రణాళికల ప్రకారం, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి ముఫ్కంజా ఇంజనీరింగ్ కాలేజీ వరకు రూ.715.16 కోట్ల అంచనా వ్యయంతో సరికొత్త స్టీల్ బ్రిడ్జి నిర్మించనున్నారు. దీనివల్ల గతంలో ప్రతిపాదించిన బంజారాహిల్స్ నుంచి ఎన్‌ఎఫ్‌సీఎల్ జంక్షన్ వద్ద 2-లేన్ సింగిల్ వే ఫ్లైఓవర్, టీవీ9 జంక్షన్ వద్ద అండర్‌పాస్‌లు వంటి అనేక పనులను రద్దు చేశారు. ఈ మార్పుల వల్ల గతంలో కేఎన్‌ఆర్ కన్స్ట్రక్షన్స్‌కు ఇచ్చిన కాంట్రాక్ట్ అగ్రిమెంట్‌ను రద్దు చేశారు. అంతేకాక, ఆ ఏజెన్సీ చెల్లించిన డిపాజిట్లను వెనక్కి ఇవ్వాలని నిర్ణయించారు. మొత్తం ప్రాజెక్టును రెండు ప్యాకేజీలుగా విభజించి పనులను వేగవంతం చేయాలని కమిటీ భావిస్తోంది. ప్యాకేజీ-1 పరిధిని జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్ నుంచి ముగ్ధ జంక్షన్ వరకు స్టీల్ ఫ్లైఓవర్‌గా మార్చాలని నిర్ణయించారు. గతంలో రూ.580 కోట్లుగా అంచనా వేసిన ఈ ప్రాజెక్టు వ్యయాన్ని సవరిస్తూ,



రూ.365.85 కోట్లకు కుదించారు. అలాగే రోడ్డు నంబర్-45 జంక్షన్, ఫిలింనగర్ జంక్షన్ ప్రాంతాల్లోని పనుల ప్రణాళికను కూడా మార్చారు. ప్యాకేజీ-2 కింద ముగ్ధ జంక్షన్ నుంచి ముఫ్కంజా కాలేజీ వరకు, బంజారాహిల్స్ రోడ్డు నంబర్-1కి అనుసంధానించే రాంపుతో కూడిన స్టీల్ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. రూ.510 కోట్లుగా ఉన్న ఈ ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.349.31 కోట్లకు సవరించారు. ఈ రెండు ప్యాకేజీల నిర్మాణ పనులను ప్రస్తుతం మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ సంస్థకు అప్పగించాలని స్టాండింగ్ కమిటీ నిర్ణయించింది. కేవలం రవాణా రంగానికే కాకుండా, నగరంలోని ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి కూడా స్టాండింగ్ కమిటీ పెద్దపీట వేసింది. ఆరాంఘర్ ? జూపార్కు మార్గంలో 6-లేన్ గ్రేడ్ సెపరేటర్ నిర్మాణానికి రూ.799.74 కోట్ల సవరించిన అంచనాలను ఆమోదించారు. అలాగే ఒవైసీ హాస్పిటల్, బహాదుర్‌పురా జంక్షన్ల వద్ద మల్టీలెవెల్ ఫ్లైఓవర్ల కోసం రూ.161 కోట్లు కేటాయించారు. మరోవైపు, జీహెచ్‌ఎంసీ పరిధిలోని చెరువుల పునరుద్ధరణ, డ్రైనేజీ వ్యవస్థల ఆధునికీకరణ, ఘన వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించారు. చింతల్ చెరువుకు రూ.20 కోట్లు, రాంపల్లి చెరువు అభివృద్ధికి రూ.40 కోట్లు మంజూరు చేయడం ద్వారా జలవనరుల పరిరక్షణకు పెద్దపీట వేసినట్లైంది.

# హైస్పీడ్ రైల్ కారిడార్ల చిచ్చు!

**హైదరాబాద్ :** హైదరాబాద్ కేంద్రంగా ప్రతిపాదించిన హైస్పీడ్ రైల్ కారిడార్ల వ్యవహారం ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజకీయ రగడకు కారణమవుతోంది. ఒకవైపు రాష్ట్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసి, భూసేకరణకు హడావుడి చేస్తుంటే.. మరోవైపు అలైన్‌మెంట్ ఇంకా ఖరారే కాలేదని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పరిణామాలు కేవలం సాంకేతిక లోపాలా లేక రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న వ్యూహాలా అనే అనుమానాలకు తావిస్తున్నాయి. తెలంగాణ మీదుగా ముంబై, బెంగళూరు, చెన్నైలకు హైస్పీడ్ రైల్ కారిడార్ల ఏర్పాటు కోసం గతంలో రైల్వే అధికారులతో అనేక దఫాలు చర్చలు జరిగాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైన రైల్వే అధికారులు.. శంషాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలోని బహాదూర్‌గూడలో రైల్ హబ్ కోసం 400 ఎకరాలు కేటాయించడాన్ని ప్రాథమికంగా ఖరారు చేసుకున్నారు. రాష్ట్ర కేబినెట్ సైతం దీనికి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. అంతర్గతంగా మార్గాలను నిర్ణయించుకున్న అధికారులు, హాలియా వంటి పలు ప్రాంతాల్లో ఎరుపు, తెలుపు రంగులతో మార్కింగ్‌లు కూడా చేశారు. తెలంగాణ పరిధిలో ముంబై-పుణే కారిడార్ 93 కిలో మీటర్లు, హైదరాబాద్-బెంగళూరు 205 కిలోమీటర్లు, హైదరాబాద్-చెన్నై 180 కిలోమీటర్ల చొప్పున మార్గాలను ప్రతిపాదించారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే పక్కనే వెళ్లేలా సవరణలు కూడా చేశారు. ఇదంతా సజావుగా సాగుతుందనుకున్న తరుణంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చేసిన ప్రకటన ఈ



ప్రణాళికలన్నింటినీ ఒక్కసారిగా గందరగోళంలోకి నెట్టింది. కారిడార్ల అలైన్‌మెంట్ ఇంకా ఖరారు కాలేదని, భూసేకరణ చేయడం నిబంధనలకు విరుద్ధమని కేంద్ర మంత్రి స్పష్టం చేయడం వెనుక రాజకీయ కోణం స్పష్టంగా కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని, భూముల గుర్తింపు కోసం అధికారులను రంగంలోకి దించడం, దీనివల్ల ప్రజల్లో భయాందోళనలు తలెత్తడం రాజకీయంగా అధికార పార్టీకి ఇరుకును తెస్తోంది. క్షేత్రస్థాయిలో మార్కింగ్‌లు వచ్చిన తర్వాత, అసలు అలైన్‌మెంట్ ఖరారే కాలేదనడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపాన్ని లేదా రాజకీయ లబ్ధి కోసమే ఉద్దేశపూర్వకంగా చేస్తున్న జాప్యాన్ని ఎత్తిచూపుతోంది.

ఒకవైపు అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో తాము వేగంగా అడుగులు వేస్తుంటే, కేంద్రం మాత్రం నిబంధనల పేరుతో బ్రేకులు వేస్తోందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా ముందుకు వెళ్తే సహించేది లేదనే సంకేతాలను కేంద్రం పంపుతోంది. మొత్తానికి, హైస్పీడ్ రైల్ కారిడార్ల అలైన్‌మెంట్ తకరారు కేవలం సాంకేతిక సమస్య కాస్తా రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున రాజకీయ రగడగా మారే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

నుంచి పోలింగ్ వరకు ప్రతి విషయంలోనూ ప్రత్యేక దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డి నాయకులకు సూచించారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, హైదరాబాద్ రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల పట్టభద్రుల స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా సామ రామ్మోహన్ రెడ్డిలు పోటీ చేస్తున్నారు. ఇప్పటికే ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడంతోపాటు ఆయా నాయకులతో సమావేశమవుతూ తమ గెలుపునకు కృషి చేయాలని కోరుతున్నారు.

### కార్యాచరణతో ముందుకెళ్లాలి

మంత్రులు, ఎమ్మెల్యేలతో గంటకు పైగా జరిగిన సమీక్ష సమావేశంలో పట్టభద్రుల ఎన్నికలతోపాటు రాష్ట్రంలోని కరవు పరిస్థితులు, విద్యుత్తు కొరత లాంటి అంశాలు కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశాలపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను ఎక్కడక్కడ తిప్పి కొట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఎన్నికలు జరుగుతున్న ఆరు ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు సమన్వయంతో పని చేయాలని, రెండు స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించేలా ఇప్పటి నుంచే కార్యాచరణతో ముందుకెళ్లాలని సీఎం సూచించారు. పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్?లు నేతలకు దిశానిర్దేశం చేశారు.

## గ్రీన్‌ఫీల్డ్ హైవేకు గ్రీన్ సిగ్నల్



-మొదటిపేజీ తరువాయి

వ్యవస్థ, పర్యాటకం మెరుగుపడనుందని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వివరించారు.

హైదరాబాద్ - శ్రీశైలం ఎన్‌హెచ్ 765పై ఎలివేటెడ్ కారిడార్‌కి విజ్ఞప్తిపై నూతన డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులకు కేంద్రమంత్రి ఆదేశించారని పేర్కొన్నారు. అలాగే పర్వతమాల పథకం ద్వారా తెలంగాణకు 5 రోప్ వేలకు ఆమోదం లభించింది. హైదరాబాద్ అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులకు మంత్రి సానుకూలంగా స్పందించారు. సేతు బంధన్ పథకం ద్వారా 3 ఆర్‌వోబీలకు ఆమోదం లభించిందని కోమటిరెడ్డి తెలిపారు.

### ఇండియన్ రోడ్ కాంగ్రెస్‌కు ఆహ్వానం

తెలంగాణలో 34 పనులకు సీఆర్ఐఎఫ్ నిధులను మంజూరు చేయాలని కోమటిరెడ్డి వెంటక్?రెడ్డి కోరగా నితిన్ గడ్కరీ కేంద్ర అధికారులను ఆదేశించారని వివరించారు. పుల్లూరు - అల్లంపూర్ - జటప్రోలు - పెంట్లవెల్లి - కొల్లాపూర్ - లింగాల - అచ్చంపేట - డిండి - దేవరకొండ - మల్లేపల్లి - నల్గొండ రాష్ట్ర జాతీయ రహదారులుగా మార్చాలని కోరడంతో సానుకూలంగా స్పందించారని తెలిపారు. అదే విధంగా ఎన్‌హెచ్ -65 హైదరాబాద్ - విజయవాడ - మచిలీపట్నం రహదారి విస్తరణ పనుల్లో వేగం పెంచుతామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నవంబర్ 19 - 22 వరకు నిర్వహించే ఇండియన్ రోడ్ కాంగ్రెస్‌కు గడ్కరీని కోమటిరెడ్డి ఆహ్వానించారు. గతంలో ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ మార్గంలో 7.1 కి.మీ మెట్రోరైలు మార్గానికి, ఇదే మార్గంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా 5.5 కి.మీ డబుల్ డెకర్‌కు ఆమోదం తెలపాలని రహదారులు, భవనాల శాఖ ఇటీవల కేంద్రాన్ని కోరగా ఇవాళ ఆమోదం లభించింది.

## అడుగంటిన భూగర్భజలాలు



-మొదటిపేజీ తరువాయి

తరలిస్తూ పంటను బతికించుకునేందుకు శ్రమిస్తున్నట్లు రైతు రాజు తెలిపాడు. మరో 20 రోజుల పాటు ఇదే విధంగా నీటిని అందిస్తేనే పంట చేతికి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. లేదంటే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని విచారం వ్యక్తం చేశాడు. ఇప్పటికే అర ఎకరం వరి పంట పూర్తిగా ఎండిపోవడంతో ఆ భూమిలో పశువులను మేపాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపాడు. "ఇంకా 20, 25 రోజులు పంటకు నీరు ఖచ్చితంగా పోయాలి. 25 రోజులు పోస్తేనే నోట్లోకి కొన్ని ముద్దలు వస్తాయి. లేదంటే మనం వదిలేసుకోవాల్సిందే. వదిలేసుకున్నాం అంటే తినటానికి కూడా ఉండదు. ప్రభుత్వం మమల్ని పట్టించుకోవాలి. మాకు ఏ పంట వేసుకోవాలి, ఏది వేసుకోవద్దని అధికారులు సూచనలు ఇవ్వాలి. ఎల్?నినోపై మాకు అవగాహన కల్పించాలి" - రాజు, రైతు

### స్పందించని అధికారులు

ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొంటునా ఇప్పటివరకు వ్యవసాయ శాఖ అధికారులు కానీ, ఇతర సంబంధిత అధికారులు కానీ స్పందించలేదని రైతులు వాపోతున్నారు. పంట సాగు చేసే సమయంలో నీటి లభ్యత, విద్యుత్ సరఫరా వంటి సమస్యలపై రైతులకు తగిన సూచనలు అందించాలని కోరారు. ఇప్పటికే కరెంట్ కష్టాలు ఎక్కువగా ఉన్నపటికీ పట్టపగలే లైట్స్ వెలుగుతున్నాయి. ఎన్నిసార్లు చెప్పినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రభుత్వం ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి

వరి పంటను కాపాడుకునేందుకు అప్పులు చేసి మరీ నీటిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రాజు లాంటి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి వ్యవసాయానికి సకాలంలో విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. అలాగే పంటలకు నీటి కొరత ఏర్పడిన ప్రాంతాల్లో పరిస్థితిని పరిశీలించి రైతులకు అవసరమైన సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల పరిస్థితిని అంచనా వేసి తగిన సలహాలు, సూచనలు అందించాలని కోరుతున్నారు.

# రామనాథ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎదలపల్లి రేణుక



**సికే న్యూస్ ప్రతినిధి ఇల్లందు.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం. మామిడిగూడెం గ్రామపంచాయతీ, వెంకటాపురం గ్రామానికి చెందిన రైతు ఈసం రామనాథం దురదృష్టశత్తు విద్యుత్ షాక్ కి గురై మరణించిన కారణంగా ఆయన కుటుంబానికి. ప్రగాఢ సానుభూతి తెలిపారు.యదల్లపల్లి రేణుక రమేష్. 3వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా తన తోటి పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు...

# నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**కేసీఆర్ పాలనలో పల్లెలన్నీ స్వర్ణయుగాన్ని తలపించాయి: ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**సికె.న్యూస్. నేరడిగొండ:**నేరడిగొండ: మండలంలోని చిన్న బుగ్గరాం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.
అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పాలనలో గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత లభించిందని, పల్లెలన్నీ స్వర్ణయుగాన్ని తలపించేలా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపట్టిందని గుర్తుచేశారు.
గ్రామ పంచాయతీ భవనం గ్రామ పరిపాలనకు కేంద్రంగా నిలుస్తుందని, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ శ్రీ రామారావు మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మరియూ నిర్మల్ నియోజకవర్గం దీ=హా ఇంచార్జి రాంకిషన్ రెడ్డి.!!



**సికె.న్యూస్. నేరడిగొండ:**నిర్మల్ జిల్లా: నిర్మల్ జిల్లాలోని తాంద్ర గ్రామంలో నిర్వహించిన సంత్ శ్రీ రామారావు మహారాజ్ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంత్ శ్రీ రామారావు మహారాజ్ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు, మహారాజ్ గారి సేవలను స్మరించుకున్నారు. సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందించిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. మహనీయుల జీవితాలు, వారి బోధనలు సమాజంలో ఐక్యత, సోదరభావం, మానవతా విలువలను పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. యువత మంచి మార్గంలో నడుస్తూ, సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు..!!
ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గం దీ=హా పార్టీ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఔత్సాహికులకు షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పోటీలు.

- ఔత్సాహికులు ఎవరైనా పాల్గొనవచ్చు.
- పోటీలలో పాల్గొనేవారు నూతనంగా రూపొందించిన వీడియోలు, తీసిన ఫోటోలు ఉండాలి.
- అక్టోబర్ 21 ఫ్లాగ్ డే సందర్భంగా పోటీల నిర్వహణ.
- ఈనెల 23వ తారీకు లోపు జిల్లా పోలీసు కార్యాలయంలో తమ ఫోటోలను వీడియోలను అందజేయాలి.
- మొదటి మూడు బహుమతులను ప్రధానం చేసి, రాష్ట్రస్థాయికి ఎంపిక.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.



**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ :**జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు పోలీసు ఫ్లాగ్ డే అక్టోబర్ 21 (అమరవీరుల దినోత్సవం) సందర్భంగా పోటీల నిర్వహణకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆహ్వానించారు. ఔత్సాహికులు ఎవరైనా పాల్గొనే విధంగా జిల్లా పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ, ఇతర పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గించకుండా షార్ట్ వీడియోలను రూపొందించాలని, అదేవిధంగా పోలీసులు చేసినటువంటి సేవల ఫోటోలను అందించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన మొదటి మూడు ఫోటోలను, వీడియోలను జిల్లాలో బహుమతి ప్రధానం చేస్తూ, రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్ర పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఈ ఫోటోలను వీడియోలను అక్టోబర్ 23 వ తారీకు లోగా జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో, ఎన్ఐబి మరియు ఐటీ కోర్ కార్యాలయాలలో ఫోటోలు మరియు పెన్ డ్రైవ్ నందు వేసిన షార్ట్ ఫిలిం ను అందించాలని తెలియజేశారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం సంఘవిద్రోహశక్తులతో పోరాడి శ్రమించి తమ అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థిని, విద్యార్థులు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా ఎస్పీ గారు పిలుపునిచ్చారు.

## దుర్గా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.



భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి.
ప్రజలందరికీ దుర్గా నవరాత్రి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ.

**సికె.న్యూస్.**దుర్గా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని దుర్గా నగర్ లో గల దుర్గా ఆలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ దుర్గా నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. నవరాత్రి ఉత్సవాలను భక్తి పరవశంతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు జిల్లా ఎస్పీకి ఘనంగా స్వాగతం పలికి, సత్కరించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# సోనాల మండల విద్యాభివృద్ధికి మరో ముందడుగు -- తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరుపై హర్షం



**సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్:**సోనాల: సోనాల మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ (ట్రూా) మంజూరు కావడం ఎంతో సంతోషకరమైన విషయమని పేర్కొంటూ, ఈ పాఠశాల మంజూరుకు కృషి చేసిన సోయం బాబురావు గారికి, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము.విద్యారంగ అభివృద్ధితోనే గ్రామీణ ప్రాంతాల భవిష్యత్తు బలోపేతం అవుతుంది. సోనాల మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కావడం ద్వారా స్థానిక విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు అందుబాటులోకి వస్తాయని ఆశిస్తున్నాము. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ఈ పాఠశాల ఉపయోగపడుతుందని భావిస్తున్నాము.సోనాల మండల ప్రజల చిరకాల ఆకాంక్షకు అనుగుణంగా ఈ పాఠశాల మంజూరు కావడం ఆనందదాయకం. ఇందుకు కృషి చేసిన సోయం బాబురావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ నిర్ణయానికి సహకరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము.
అదేవిధంగా, పాఠశాల నిర్మాణం, అవసరమైన మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల నియామకం వంటి తదుపరి ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు వీలైనంత త్వరగా విద్య అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.సోనాల మండల అభివృద్ధిలో విద్యకు ప్రాధాన్యత కల్పిస్తూ, మన పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడం మనందరి బాధ్యత.సోనాల మండల ప్రజల తరఫున సోయం బాబురావు గారికి, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి మరోసారి హృదయపూర్వక అభినందనలు.
ఇట్లు,
సోనాల మండల కన్వీనర్ గాజుల పోతున్న

# ఏన్కూరులో అదుపుతప్పిన డీసీఎం వాహనం




- లచ్చగూడెం వద్ద ఘటన.. తృటిలో తప్పిన పెను ప్రమాదం

**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ అక్టోబర్ 13 2026:** ఏన్కూరు మండలం శ్రీరామగిరి గ్రామపంచాయతీ పరిధిలోని లచ్చగూడెం వద్ద డీసీఎం వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఎదురుగా వస్తున్న మరో వాహనాన్ని తప్పించే క్రమంలో డీసీఎం అదుపుతప్పినట్లు డ్రైవర్ తెలిపాడు. అయితే డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడిపినట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.
మద్యం మత్తులో వాహనాలు నడిపితే ప్రమాదాలకు ఆహ్వానించినట్లే! రోడ్లపై వాహనాలు నడిపే సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండటంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.
ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల డ్రైవర్లతో పాటు ఇతర ప్రయాణికులు, వాహనదారులు, పాదచారుల ప్రాణాలకు సైతం ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల అమాయకులు ప్రమాదాల బారిన పడే పరిస్థితులు ఏర్పడతాయి.
లచ్చగూడెం వద్ద జరిగిన ఈ ఘటనలో డీసీఎం డ్రైవర్‌తో పాటు ఇతరులెవరికీ గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# ప్లాట్ల డబుల్ రిజిస్ట్రేషన్‌తో మోసం.. ముగ్గురి పై కేసు నమోదు

- ఇప్పటికే విక్రయించిన భూమిని మరోసారి రిజిస్ట్రేషన్ చేసినట్లు ఫిర్యాదు
- ఏ-1 రిమాండ్‌కు తరలింపు.. ఏ-2 అరెస్ట్, మరో నిందితురాలు పరారీలో
- మావల ఇన్స్పెక్టర్ బేడీ ప్రేమ్ కుమార్




**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ :**ఆదిలాబాద్ జిల్లా మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని భట్టి సావర్గావ్ శివారులో ప్లాట్ల డబుల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి వచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు నిందితులపై మావల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకోగా, ఏ-1ను రిమాండ్‌కు తరలించగా, ఏ-2కు అరెస్ట్. మరో నిందితురాలు పరారీలో ఉన్నట్లు మావల ఎస్‌హెచ్‌ఓ బి.డి. ప్రేమ్ కుమార్ తెలిపారు.
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2016లో భట్టి సావర్గావ్ శివారులోని సర్వే నంబర్ 52/3/1లో సంతన్న అనే వ్యక్తి నుంచి పలువురు ప్లాట్లు కొనుగోలు చేశారు. ఇందులో భాగంగా ఫిర్యాదుదారుడు మహమ్మద్ సమీర్ ప్లాట్ నంబర్ 309ను 40ఐ50 అడుగుల విస్తీర్ణంలో కొనుగోలు చేసి, డాక్యుమెంట్ నంబర్ 2719/2016 ద్వారా తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. అయితే, ఇప్పటికే విక్రయించిన భూమిలోని 15 గుంటలను 2020లో ఎలాంటి సమాచారం లేకుండా రాళ్లబండి జ్యోతిర్మయి పేరుతో మరోసారి రిజిస్ట్రేషన్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ డబుల్ రిజిస్ట్రేషన్ కారణంగా ప్లాట్ల యజమానులు తమ స్థలాలను విక్రయించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆర్థికంగా నష్టపోతున్నారని ఫిర్యాదుదారుడు ఆరోపించారు. ఫిర్యాదు మేరకు జతీ.చీశీ. 692/2026 ఖ/రావష. 420, 467, 468, 471 తీ/ష 34 ఞాజ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో ఏ-1, ఏ-2లను 12.10.2026న అరెస్ట్ చేయగా, ఏ-1ను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఏ-2కు అరెస్ట్. ఏ-3 పరారీలో ఉన్నట్లు మావల ఎస్‌హెచ్‌ఓ బి.డి. ప్రేమ్ కుమార్ తెలిపారు.
నిందితుల వివరాలు:
1. దర్శనాల సంతన్న (63), ం/శీ దర్శనాల సత్తెన్న, నివాసం: భట్టి సావర్గావ్, ఆదిలాబాద్. (ఏ-1: అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు)
2. రాళ్లబండి భగవాండ్లు (61), ం/శీ రాళ్లబండి పోశెట్టి, నివాసం: భుక్తాపూర్, ఆదిలాబాద్. (ఏ-2: అరెస్ట్)3. రాళ్లబండి జ్యోతిర్మయి. (ఏ-3: పరారీలో ఉంది)

# విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి.. మొత్తం 20 మంది నిందితుల అరెస్ట్

- గంజాయి కేసు దర్యాప్తుకు వెళ్లిన పోలీసులపై రాళ్లు, కర్రలతో దాడి
- ఐదుగురు పోలీసులకు గాయాలు.. ప్రభుత్వ పోలీసు వాహనం ధ్వంసం
- సోమవారం ఏడుగురు, నేడు మరో 13 మంది అరెస్ట్
- పోలీసుల విధులకు ఆటంకం కలిగించినా, దాడులకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవు -- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్




**సికె.న్యూస్. ప్రతినిధి..ఆదిలాబాద్ :**విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేసి, వారిని నిర్బంధించి, ప్రభుత్వ పోలీసు వాహనాన్ని ధ్వంసం చేసిన ఘటనలో మొత్తం 20 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. సోమవారం ఏడుగురు నిందితులను అరెస్ట్ చేయగా, మంగళవారం మరో 13 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు మంగళవారం స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను వెల్లడించారు.

సిరికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారుపేట గ్రామంలో అక్టోబర్ 10వ తేదీ ఉదయం గంజాయి కేసు దర్యాప్తులో భాగంగా వెళ్లిన పోలీసు సిబ్బందిపై ఈ దాడి జరిగింది. సిరికొండ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 90/2026, చీణూూ చట్టం కింద ఉన్న గంజాయి కేసు దర్యాప్తు నిమిత్తం ఇచోడా సీఐ సీహెచ్. రమేష్, కానిస్టేబుల్ బత్తుల శివప్రసాద్‌తో పాటు మరో ముగ్గురు పోలీసు సిబ్బంది ప్రభుత్వ పోలీసు వాహనంలో బంగారుపేట గ్రామానికి వెళ్లారు.గంజాయి కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన నేపథ్యంలో, కొందరు వ్యక్తులు గుంపుగా ఏర్పడి పోలీసులపై దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసు వాహనంపై రాళ్లు రువ్వడంతో పాటు, పోలీసు సిబ్బందిపై కర్రలతో దాడి చేసి గాయపరిచినట్లు, వారిని బలవంతంగా సర్పంచ్ ఇంటికి తీసుకెళ్లి నిర్బంధించినట్లు తెలిపారు.అంతేకాకుండా పోలీసులను చంపుతామని బెదిరించడం, ప్రభుత్వ పోలీసు వాహనాన్ని ధ్వంసం చేయడం, ప్రభుత్వ ఫోన్‌ను ధ్వంసం చేయడంతో పాటు మరో సెల్‌ఫోన్, క్రైమ్ నంబర్ 79/2026కు సంబంధించిన సీడీ ఫైల్‌ను అపహరించినట్లు తెలిపారు.ఈ ఘటనలో కానిస్టేబుల్ బత్తుల శివప్రసాద్ ఎడమ చేతికి ఎముక విరగగా, ఇచోడా సీఐ సీహెచ్. రమేష్ భుజం, వీపు భాగాల్లో గాయాలయ్యాయి. ఏఎస్ఐ రాథోడ్ బలిరామ్ ఎడమ చేయి, తొడ, భుజానికి గాయాలయ్యాయి. ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ భీంరావుకు కుడి చేయి, నడుము భాగాల్లో గాయాలు కాగా, ఏఆర్ కానిస్టేబుల్ గంగారాంకు తలపై రక్తస్రావ గాయమైంది.ఈ ఘటనపై కానిస్టేబుల్ బత్తుల శివప్రసాద్ ఫిర్యాదు మేరకు సిరికొండ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 92/2026 కింద దీఈూ సెక్షన్లు 109, 303(2), 137, 121, 140, 191 తీ/ఒ 190 మరియు ప్రభుత్వ ఆస్తుల నష్టం నివారణ చట్టం (ూణూూ ూఝ) సెక్షన్ 3 కింద కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తును ఇచోడా పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగించి, దర్యాప్తులో భాగంగా నిందితులను అరెస్ట్ చేశారు.

**నిందితుల అరెస్ట్ వివరాలు:**

ూ1 నుంచి ూ7 వరకు: ఏడుగురు నిందితులను 12-10-2026న అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచి (హైదరాబాద్ జైలు) రిమాండ్‌కు తరలించారు.

ూ8 నుంచి ూ20 వరకు: 13 మంది నిందితులను 13-10-2026న అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచడం జరిగింది.

1). చిక్రం రాము (38) ం/శీ జగరావు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.(సర్పంచ్)
2). పెందూర్ బాదు పటేల్ ఏ పెందూర్ బదిరావు (33) ం/శీ బందు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.(పటేల్)
3). పెందూర్ మారుతి (38) ం/శీ జైతు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.(మాజీ ఎంపిటిసి)
4). చాకటి ఇంద్రకాంత్ (28) ం/శీ రాములు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.
5). సెడ్మాకే భీంరావు (27) ం/శీ సోను, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.
6). పెందూర్ అరుణ్ కుమార్ (32) ం/శీ లక్ష్మణ్, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.
7). పెందోర్ శ్రీరామ్ (32) ం/శీ జ్యోతిరామ్, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.
8). పెందోర్ జ్యోతిరామ్ (59) ం/శీ పెందోర్ మోతిరామ్, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.
9). కినక భీంరావు (64) ం/శీ కినక రాజు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.
10). పెందూర్ మహేశ్వర్ (35) ం/శీ పెందోర్ రాజేశ్వర్, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.4
11). మడావి కృష్ణ (26) ం/శీ మడావి సోనేరావు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.
12). పెందూర్ రవి (26) ం/శీ పెందూర్ జ్యోతిరామ్, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.
13). పోయం తిరుపతి (18) ం/శీ పోయం శంభు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.
14). ఆత్రం జల్పతిరావు (55) ం/శీ ఆత్రం మాణిక్రావు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.
15). పెందూర్ మనోహర్ (45) ం/శీ పెందూర్ జంగు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.
16). సిదం నరేష్ (21) ం/శీ సిదం భీంరావు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.
17). గడ్డం విజయ్ కుమార్ (25) ం/శీ గడ్డం రాజన్న, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.
18). చేదం శ్రీనివాస్ (31) ం/శీ చేదం పెద్దయ్య, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.
19). పెందోర్ సోము (37) ం/శీ పెందూర్ లచ్చు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.
20). పోయం గంగారాం (37) ం/శీ పోయం చిత్రు, వాయిపేట్ గ్రామం, సిరికొండ మండలం.

దాడిలో పాల్పడిన ఇతరుల పాత్ర పై దర్యాప్తు కొనసాగుతుందని, దాడిలో పాల్పడిన ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని తెలియజేశారు.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ: పోలీసు సిబ్బంది చట్టబద్ధంగా విధులు నిర్వహిస్తున్న సమయంలో వారిపై దాడి చేయడం, విధులకు ఆటంకం కలిగించడం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని పోలీసులపై దాడులకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని, నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి రుత్వీక్ సాయి కొట్టే ఐపీఎస్ పాల్గొన్నారు.

# సోనాల మండల కేంద్రం లో తెలంగాణ పబ్లిక్ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



**సికె.న్యూస్. సోనాల:**ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మా మండల ప్రజాలోకం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు

ూూ ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషి చేసిన మా మండల వాసి మాజీ ఎంపీ సోయం బాపూరావు గారికి ధన్యవాదాలు

నాడు వద్దని వ్యతిరేకించిన వాళ్లే నేడు తొడలు కొడుతున్నారు.సోనాల ప్రజానీకం మిమ్మల్ని వదిలిపెట్టదు

బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్

సోనాల మండల కేంద్రం లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఎంతో మంది పేద,గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం తన సొంత మండలం లో ూూ ఏర్పాటు చేయాలని పట్టు విడువని విక్రమార్కుడిలా సోయం బాపురావు గారి కృషి అభినందనీయం ఎంతో మంది నాయకులు అడ్డుపడ్డా కూడా విద్యార్థుల భవిష్యత్ కోసం ూూ స్కూల్ ఏర్పాటు కొరకు కృషి చేసిన సోయం బాపూరావు గారికి,నరేష్ జాదవ్ గారికి,ఆదే గజేందర్ గారికి,తుల అరుణ్ గారికి మరియు దీని కోసం పాటు పడ్డ ప్రతి ఒక్కరికి మా మండల తరపున ప్రత్యేక ధన్యవాదాలు

# పేదలకు చీరల పంపిణీ, సొంత ఖర్చులతో పేదలను ఆదుకున్న దాత, అయంగల్ల సత్యనారాయణ,

- సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయిబాబా ఆధ్వర్యంలో







**అక్టోబర్ 12, (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయిబాబా ఆధ్వర్యంలో, పేద నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా సన్మానించారు, సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయిబాబా, మాట్లాడుతూమన గ్రామానికి చెందిన దాత, చందాయిపేట వాసి అయంగల్ల సత్యనారాయణ తన సొంత ఖర్చులతో, తన సొంత గ్రామానికి సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. చీరల పంపిణీ చేయడం చాలా గొప్ప గుణం గల వ్యక్తి సత్యనారాయణ చీరల పంపిణీ ఏర్పాటు ఈ కార్యక్రమంలో దాదాపు నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు.అనంతరం దాత సత్యనారాయణను, సర్పంచ్ మహేశ్వరి సాయిబాబా ఉప సర్పంచ్ శాలువతో ఘనంగా సన్మానించారు, మరియు అయంగల సత్యనారాయణ గ్రామ సర్పంచ్ మహేశ్వరి సాయిబాబా ను, ఉప సర్పంచ్ నగేష్ గుప్త ను, శాలువాలతో వారు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మహేశ్వరి సాయిబాబా మాట్లాడుతూ. చందాయిపేట బిడ్డ అయిన సత్యనారాయణ తన సొంత ఊరిపై మమకారంతో, పేదలపై ప్రేమతో సొంత డబ్బులు ఖర్చుపెట్టి చీరలు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమని, ఇలాంటి దాతలు గ్రామానికి ఆదర్శమని కొనియాడారు.దాత సత్యనారాయణ మాట్లాడుతూ, తాను ఎక్కడ ఉన్నా నా సొంత గ్రామాన్ని మర్చిపోనని, తనకు చేతనైనంతలో గ్రామంలోని పేదలకు, అవసరంలో ఉన్నవారికి సాయం చేస్తూనే ఉంటానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేశ్వరి సాయిబాబా, ఉప సర్పంచ్ నగేష్ గుప్త, మార్కెట్ డైరెక్టర్ ఎండి ముజామిల్,కనమల నాగరాజు, రవి, వార్డ్ సభ్యులు ఉమారాణి కుమార్, పెద్దలు, స్వామి గౌడ్, రమేష్ యాదవ్, యువకులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలువలో పడి పాడి గేదె మృతి

**సీతారామ ప్రాజెక్టు కాలువ బ్రిడ్జి వద్ద ఘటన.. రైతుకు ఆర్థిక నష్టం**




**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ అక్టోబర్ 13 2026:** ఏన్కూరు మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండా నుంచి రేపల్లెవాడ గ్రామాల మధ్య ఉన్న సీతారామ ప్రాజెక్టు కాలువ బ్రిడ్జి వద్ద పాడి గేదె కాలువలో పడి మృతి చెందింది. ఈ ఘటనలో హిమామ్‌నగర్ గ్రామానికి చెందిన రైతు గేదెను కోల్పోయి ఆర్థికంగా నష్టపోయాడు.

వివరాల్లోకి వెళ్తే.. రైతుకు చెందిన పాడి గేదె కాలువ గట్టుపై మేత మేస్తుండగా ప్రమాదవశాత్తూ కాలువలో పడిపోయింది. నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో గేదె కొట్టుకుపోతూ కాలువకు అడ్డంగా ఉన్న నల్ల పైపునకు చిక్కుకుంది. గేదెను బయటకు తీసేందుకు ప్రయత్నించినప్పటికీ నీటి ప్రవాహం కారణంగా సాధ్యం కాలేదు. చివరకు గేదె మృతి చెందింది.

పరిహారం కోసం రైతు ఎదురుచూపులు

పాడి పశువులపై ఆధారపడి జీవించే రైతులకు పశువుల మృతి ఆర్థికంగా నష్టాన్ని కలిగిస్తుంది. ఈ ఘటన జరిగి సుమారు 24 గంటలు గడిచినా సంబంధిత కాలువ యాజమాన్యం స్పందించలేదని సమాచారం.

సంబంధిత అధికారులు ఘటనపై విచారణ చేపట్టి, ప్రమాదానికి గల కారణాలను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. కాలువకు అడ్డంగా ఉన్న పైపులు, ఇతర ప్రమాదకర ప్రాంతాలను తనిఖీ చేసి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు. బాధిత రైతుకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి, నిబంధనల ప్రకారం పరిహారం అందించే అవకాశాలను పరిశీలించాలని కోరుతున్నారు.

# స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వలాభం కోసం పనిచేయడు ప్రజల కోసం పనిచేస్తాడు.



**ధర్మసాగర్ మండల అధ్యక్షులు పెసరు రమేష్**

**సీకే న్యూస్ అక్టోబర్ 13 మంగళవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**

స్థానిక ధర్మ సార్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెసరు రమేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశమునకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గుర్రం ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సమావేశంలో మాజీ ఉపముఖ్యమంత్రి మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య సోమవారం రోజు ధర్మసాగర్ లో ప్రెస్ మీట్ పెట్టి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై చెప్పిన ఆరోపణలు అవాస్తవమని, పెద్ద పెండ్యాల సర్పంచ్ తోట నాగరాజు, హన్మకొండ జిల్లా నాయకులు ధర్మపురం యాకోబ్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం ప్రసాద్, ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెసరు రమేష్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, మాజీ ఉప ముఖ్యమంత్రి మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ధర్మసాగర్ లో సోమవారం రోజున విలేకరుల సమావేశం ఏర్పరచి ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి మీద నిందలు వేసి ఆరోపణలు చేస్తున్నారు, నీవు మాట్లాడే మాటలు ఆ వాస్తవమని ఎమ్మెల్యే శ్రీహరి కాంట్రాక్టులు ఇచ్చే వారి దగ్గర నుండి పర్సంటేజీలు తీసుకొని పనులు చేస్తున్నారని అనడం శోచనీయమని, నీకు తెలిసిన కాంట్రాక్టర్ల నుండి అదే కాంట్రాక్టర్లు నా వద్ద ఇన్ని డబ్బులు అడిగినారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని చెప్పించి, రుజువు చేసి నిరూపించు, కానీ నోరు ఉందని ఎటుబడితే అలా మాట్లాడుతానని అనుకుంటే నీవు తీసుకున్న గోతిలో నీవే పడుతున్నామని గ్రహించు,,నిజాన్ని నిర్భయంగా ప్రజల మధ్యలకు వచ్చి ఎమ్మెల్యే శ్రీహరి తప్పులు చేసినాడని ఒక్కటైన నీవు రుజువు చూపించు, అంతేగాని కెసిఆర్, కేటీఆర్ దగ్గర ఏదో మెప్పు పొందాలని మాట్లాడితే కుడిదిలో పడ్డ ఎలుకావాలే నీవు తండ్లాడవలసి వస్తుంది అని హెచ్చరిస్తూ, ఇకనైనా నీ ఆలోచనలు తప్పని తెలుసుకొని, స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాలు, గ్రామాలకు అభివృద్ధి కోసం సహకరించి ఉండాలని ,లేదు నా రీతిన నేను పోతానని అనుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకుంటారు అనే ని అవివేకానికి నిదర్శనం.ప్రెస్ మీట్ పెట్టి నీ అనాలోచితమైన మాటలు మాట్లాడడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు.ఇకనైనా మంచి జరిగితే మంచి చెప్పు, చెడు జరిగితే చెడు చెప్పు అంతేగాని, మంచిని కూడా చెడుగా చేసి, చెప్పడం నీకు సరితూగదు అని కడియం శ్రీహరి పై అనుమానాలు, అపోహలు పెట్టుకొని మాట్లాడితే అది నా పొరపాటు అని కడియం శ్రీహరికి క్షమాపణలు చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండలంలోని స్థానిక ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా, వరంగల్ ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్ ,వివిధ గ్రామాల ప్రస్తుత సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ఎంపీపీలు, మాజీ కో-ఆపరేటివ్ మెంబర్లు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత వార్డు మెంబర్లు, మాజీ వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ,మండలా నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎం.డి. సిరాజుద్దీన్ అహ్మద్



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:**మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మదనాపురం మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.డి. సిరాజుద్దీన్ అహ్మద్ సూచించారు.ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాత టైర్లు, ఖాళీ డబ్బాలు, కొబ్బరి చిప్పలను తొలగించాలని తెలిపారు. ప్రతి ఆదివారం డ్రై డే పాటిస్తూ నీటి ట్యాంకులు, కూలర్లు శుభ్రం చేయాలన్నారు. దోమల నివారణకు దోమతెరలు ఉపయోగించాలని సూచించారు.జ్వరం, తీవ్రమైన ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని, స్వయంగా మందులు వాడకూడదని తెలిపారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు ప్రజలు, గ్రామపంచాయతీలు సమన్వయంతో పనిచేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## నాగులవంచ రామాలయం సెంటర్‌లో ఘనంగా మహా అన్నదానం.

- నవరాత్రి ఉత్సవాల్లో భక్తులకు అన్నప్రసాద వితరణ
- పాల్గొన్న సర్పంచ్ నారగాని రాంబాయి.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి, శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది.

భక్తులకు అన్నప్రసాద వితరణ

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు అన్నప్రసాదం అందించడంతో పాటు సేవాభావాన్ని చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులతో ప్రాంగణం సందడిగా మారింది.

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదం అందించారు. ఆధ్యాత్మికతతో పాటు సేవాభావం

పండుగలు భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని బలపరుస్తాయి. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజంలో సేవాభావానికి నిదర్శనంగా నిలుస్తుంది. భక్తులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి.

పాల్గొన్న ప్రముఖులు.. దేవస్థాన ధర్మకర్తలు

ఈ మహా అన్నదాన కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి, మత్తేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అలాగే దేవస్థాన ధర్మకర్తలుగా ఉన్న ఏటుకూరి శిరీష, వెగ్గళం పాండురంగాచారి, పాడిశాల మైసయ్య, వేముల కృష్ణ, వెచ్చా మంగయ్య, సిరిసాని రమణప్రసాద్, అర్చకులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఫణిహారం వెంకట రమణాచార్యులు, ఇతర కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నారగాని శ్రీనివాసరావు, అంబటి శాంతయ్య, కోమిని వెంకటేశ్వర్లు, ఆలస్యం బసవయ్య, సిలువేరు సైదులు,నెల్లూరి రమేష్ , రౌత్ అప్పారావు, ప్రజా దర్బార్ రిపోర్టర్ గడ్డం విజయ్, కొండ గోపి, మద్దినేని వెంకటేశ్వర్లు, నన్నక నాగేశ్వరరావు, , తన్నీరు నరసింహారావు , ఆలస్యం శీను ,కోలేటి పెద్ద బ్రహ్మం, చిన్న బ్రహ్మం,భక్తులు భవాని దీక్ష మాలదారులు మరియు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## చింతకానిలో జనసంద్రంగా బతుకమ్మ సంబరాలు

- పాల్గొన్న సర్పంచ్ కిలారు మనోహర్ బాబు





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని గ్రామ రామాలయం సెంటర్ దగ్గరలో ఉన్న కనకదుర్గమ్మ విగ్రహం వద్ద అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ నిర్వహించడం జరిగింది. ఇది ముఖ్యంగా ఆడపడుచుల ఆత్మగౌరవానికి ఐక్యతల ప్రతీక ఆడబిడ్డలందరూ పుట్టింటికి చేరి తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబరాలు పాల్గొంటునరు.

బహుమతులు కోసం పోటీ పడ్డలి మహిళలు

బతుకమ్మ సంబరాల అనంతరం మహిళలకు ఆటలు పోటీలలో భాగంగా వాటర్ బాటిల్ లో నీళ్లు నింపే ఆటను కమిటీ వారు నిర్వహించినారు. ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు బహుమతులు కోసం పోటీపడి మరి ఆడిన మహిళలు. గెలిచిన వారికి బహుమతులు అందజేసినారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దంపతులు కోలా ఉమారాణి, నాగేశ్వరావు, విగ్రహ దాత బండి రమణ,స్థల దాత వెన్నెబోయిన రాజు వార్డు మెంబెర్స్ కిలారు బాబురావు, షేక్ రహీమ్ తుల్లా, పొనుగోటి బాబు, గంధసిరి లలిత, నాయకులు, బండి ప్రసాద్,షేక్ జానీమియా, మేకనబోయిన రాంబాబు,నారపోగు రామకృష్ణ, కడవకంటి మోహన్ రావు, చింతల సైదులు, పోతురాజు గోపాల్ రావు, షేక్ షంషుద్దీన్, బండి వెంకటేశ్వర్లు, కోలుకుల వెంకటేశ్వర్లు, గంధసిరి శ్రీను,గడ్డం వెంకటేశ్వర్లు, బచ్చు బాబు, జిక్కి వీరబాబు, కనగాని బుచ్చయ్య,పొనుగోటి ప్రసాద్,పొనుగోటి చిన్న రత్నాకర్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు ఉధృతం చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి దండి




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని:ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు పార్టీ నాయకులు,కార్యకర్తలు నిరంతర కృషి చేస్తూ ఉద్యమాలను ఉదృతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం చింతకాని మండల కేంద్రంలో కామ్రేడ్ గంగవరపు విజయకుమార్ భవనంలో జరిగిన సిపిఐ మండల సమితి సమావేశకి అధ్యక్షులు ఆవుల నర్సింహారావు నిర్వహించిన ఆయన మాట్లాడారు.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్ముతుందని దేశ ప్రజల పట్ల మోడీ ప్రభుత్వానికి ఏమాత్రం చెత్తసిద్ధి లేదని ధరలు పెరిగిపోయి సామాన్యుడు బతకలేని పరిస్థితి ఏర్పడుతుంటే యుద్ధం పేరుతో దేశాన్ని మతం పేరుతో దేశ ప్రజలను విచ్ఛిన్నం చేసి కులాలు, మతాలుగా విభజించి దేశాన్ని పాలిస్తుందని విమర్శించారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలో పేతం చేయడంతో పాటు ప్రజలకు ఎదురవుతున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని అన్నారు. కార్మికులు, రైతులు, వ్యవ సాయ కూలీల హక్కుల సాధన కోసం పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు. పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను గ్రామస్థా యిలో విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరచాలని పిలుపుని చ్చారు. సమావేశంలో పార్టీ నిర్మాణం, గత కార్యక్రమాల సమీక్ష, డిసెం బర్ 1,2,3 తేదిల్లో నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమం, తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య మహాసభలు, ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల ఓటర్ల నమోదు తది తర అంశాలపై చర్చించారు. రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమా లపై నాయకులు కార్యాచరణ రూపొందించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్ర బాబు, రామాంజనేయులు, పావులూరి మల్లిఖార్జున రావు, కూచిపూడి రవి, పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, జిల్లా సమితి సభ్యులు పర్చా రామచంద్ర రావు, నారపోగు హేమ, మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, నాయకులు పదిమల వెంకటనర్సయ్య, తాళ్ళూరి యాదగిరి, తుపాకుల లక్ష్మి నారాయణ, తుపాకుల సైదులు అంజయ్య, చాట్ల రమేష్, కొత్తపల్లి రమేష్, గుండ్ల బేబీ రాణి, దస్తగిరి, ఆవుల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

## హత్యకు గురైన దళిత యువకుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



సికె.న్యూస్. ప్రతినిధి. అదిలాబాద్

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు..

బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా చెప్పిన నేతలు

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూడల స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ గార్లు పాల్గొని వారు మాట్లాడుతూ..

నేరడిగొండ మండలం బుగ్గారం గ్రామానికి చెందిన దళిత మాదిగ యువకుడు నాతరి సతీష్ ను (25) జూన్ 17న ఓ వర్గానికి చెందిన నలుగురు మరో ఇద్దరు యువకులు కుల వివక్షతతో నమ్మించి పథకం ప్రకారం తీసుకెళ్లి అత్యంత కిరాతకంగా దారుణంగా హత్య చేసి బోత్ కరత్ వాడ ప్రాజెక్టులో శవాన్ని పడేశారు. దర్యాప్తు చేసిన పోలీసు అధికారులు విచారణ అనంతరం వారిపై హత్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, చీటింగ్, నిందితులు ఉద్దేశపూర్వకంగా చంపిన విధానంపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి వారిని రిమాండ్ తరలించడం జరిగింది,, ఈ నేపథ్యంలో ఈ ఘటన జరిగి సుమారు నాలుగు నెలలు గడుస్తున్న బాధిత కుటుంబం గతంలో భర్తను కోల్పోయి ఇద్దరు ఆడ కూతుర్లు కలిగిన ఆ తల్లి చేతికి అంది వచ్చిన కొడుకు హత్యకు గురై కడుపుకోత మిగిలింది,, శోకసంద్రంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఇప్పటివరకు చట్టపరంగా ఆ కుటుంబానికి అండగా నిలవాల్సిన అధికారులు ఇప్పటివరకు స్పందించకుండా నిర్లక్ష్యం వహించడం బాధాకరం ఇట్లాంటి పరిస్థితుల్లో జిల్లా కలెక్టరు తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి చట్టపరంగా రావలసిన పరిహారం, పునరావాసం, విద్యా, ఉపాధి, అందించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాము అలాగే ఇప్పటివరకు ఈ ఘటన పై స్పందించకుండా జాప్యం చేసిన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని గుర్తు చేస్తూ డిమాండ్ చేస్తున్నాము.

బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంపూర్ణంగా అండగా ఉంటూ వారి పక్షాన జిల్లావ్యాప్తంగా ఆందోళనలతో పోరాటం చేస్తామని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాము. పరామర్శించిన వారిలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గజ్జల శంకర్ మాదిగ, కారెం రవి మాదిగ, సంతోష్ మాదిగ, రోడ్డ గంగన్న, అశోకు, సారంగ రవి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ, దాత, అయంగల్ల సత్యనారాయణ,

గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయిబాబ ఆధ్వర్యంలో



అక్టోబర్,12 చేగుంట చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో మానవత్వాన్ని చాటే కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయిబాబా ఆధ్వర్యంలో, గ్రామ వాసి, దాత అయం గల్ల సత్యనారాయణ తన సొంత ఖర్చులతో నిరుపేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. తన పుట్టిన ఊరికి ఏదైనా చేయాలనే ఆలోచనతో సత్యనారాయణ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని పేద మహిళలకు చీరలను అందజేసి వారి ముఖాల్లో చిరునవ్వు నింపారు. అనంతరం గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయిబాబా, సేవదాత అయిన సత్యనారాయణను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేశ్వరి సాయిబాబా మాట్లాడుతూ సత్యనారాయణ సేవా భావం అభినందనీయమని, ఇతర యువతకు ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, తాలూకా మహేశ్వరి సాయిబాబా, ఉప సర్పంచ్ నగేష్ గుప్తా ఏఎంసీ డైరెక్టర్ ముజామిల్, కనమల నాగరాజు, వై రవి, వార్డు సభ్యులు ఉమా రాణి కుమార్, పెద్దలు స్వామి గౌడ్, సిద్ది రాములు, రమేష్ యాదవ్, మధు, దుర్గయ్య, మహేష్, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# నేడే సాగునీరు విడుదల కై ధర్నా కార్యక్రమం

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల ధర్నా**

**ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్ష వర్ధన్ రెడ్డి**



సికే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:చిన్నంబావి మండలంలో మండల బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలో ముఖ్య కూడలిలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుచున్నది. రైతులకు నీళ్లు ఇవ్వకుండా పంటలు ఎండుతున్న పట్టించుకోని అధికారులు, ప్రభుత్వం మంత్రి సొంత మండలంలో పంటలు ఎండుతున్న పట్టించుకోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులకు నీళ్లు అందించి ఎండుతున్న పంటలను కాపాడాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు చిన్నంబావి మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మండల మాజీ, తాజా ప్రజా ప్రతి నిధులు పాల్గొంటున్నారు. కావున మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి. మండలంలోని నీళ్ళు అందక ఎండుతున్న పంటల రైతులందరూ కూడా ధర్నా కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా అదే విధంగా గ్రామ, గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు తప్పకుండా ఈ కార్యక్రమనికి హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి రైతులకు నీళ్లు వచ్చేంత వరకు పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## మెదిగూడ గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి



సికె.న్యూస్. ప్రతినిధి..ఆదిలాబాద్

ఐదుగురు పేకాటరాయుళ్లు పట్టివేత.. మరో ముగ్గురు పరారీ

రూ.38,640 నగదు, 52 పేకాట కార్డులు, 5 సెల్‌ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

జైనత్ ఎస్ఐ పి గౌతమ్

ఆదిలాబాద్ జిల్లా జైనథ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భోరజ్ మండలం మెదిగూడ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు జైనథ్ పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకోగా, మరో ముగ్గురు పోలీసులను చూసి పరారయ్యారు. మొత్తం 8 మందిపై జైనథ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

**పోలీసులు పట్టుకున్న నిందితుల వివరాలు:**

1. సయ్యద్ హుస్సేన్ (44), ధనోరా-కె గ్రామం, ఇంద్రవెల్లి మండలం.
2. బుర్రిన్ వినోద్ (40), లాండసాంగ్వి గ్రామం, జైనథ్ మండలం.
3. గోపతి ప్రమోద్ (38), మెదిగూడ గ్రామం, సాత్నాల మండలం.
4. ధనీర్ దశరథ్ (25), ఇంద్రవెల్లి గ్రామం, ఇంద్రవెల్లి మండలం.
5. గొర్ల రాకేష్ (36), లాండసాంగ్వి గ్రామం, ఆదిలాబాద్ మండలం.

పరారీలో ఉన్న నిందితులు:

6. దుమాని రాకేష్.
7. దగె సుధాకర్.
8. ఉట్ల శ్రీకాంత్.

పట్టుబడిన ఐదుగురు నిందితుల నుంచి పోలీసులు రూ.38,640 నగదు, 52 పేకాట కార్డులు, ఐదు సెల్‌ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడటం, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడటం నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. గ్రామాల్లో పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు.

## పొనుగోడులోఘనంగామహా అన్నదానకార్యక్రమం

23వవార్షికోత్సవంసందర్భంగా భక్తులకు మహాఅన్నదానం



గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు పొనుగోడుసూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గెల్లి లచ్చయ్య గేటు సమీపంలో శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని సాముల శ్రీనివాస్ రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు అందె సత్యనారాయణ, గారు ఉపసర్పంచ్ జోగు అరవింద్ రెడ్డి మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ కటకం లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ సభ్యులు, పొనుగోడు గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అందరి సహకారంతో అన్నదాన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## నాగులవంచ రామాలయం సెంటర్‌లో ఘనంగా మహా అన్నదానం.

- నవరాత్రి ఉత్సవాల్లో భక్తులకు అన్నప్రసాద వితరణ
- పాల్గొన్న సర్పంచ్ నారగాని రాంబాయి.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి, శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొంది.

భక్తులకు అన్నప్రసాద వితరణ

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు అన్నప్రసాదం అందించడంతో పాటు సేవాభావాన్ని చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులతో ప్రాంగణం సందడిగా మారింది.

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదం అందించారు.ఆధ్యాత్మికతతో పాటు సేవాభావం

పండుగలు భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని బలపరుస్తాయి. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజంలో సేవాభావానికి నిదర్శనంగా నిలుస్తుంది. భక్తులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి.

పాల్గొన్న ప్రముఖులు.. దేవస్థాన ధర్మకర్తలు

ఈ మహా అన్నదాన కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి, మత్తేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అలాగే దేవస్థాన ధర్మకర్తలుగా ఉన్న ఏటుకూరి శిరీష, వెగ్గళం పాండురంగాచారి, పాడిశాల మైసయ్య, వేముల కృష్ణ, వెచ్చా మంగయ్య, సిరిసాని రమణప్రసాద్, అర్చకులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఫణిహారం వెంకట రమణాచార్యులు, ఇతర కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నారగాని శ్రీనివాసరావు, అంబటి శాంతయ్య, కోమిని వెంకటేశ్వర్లు, ఆలస్యం బసవయ్య, సిలువేరు సైదులు,నెల్లూరి రమేష్ , రౌత్ అప్పారావు, ప్రజా దర్బార్ రిపోర్టర్ గడ్డం విజయ్, కొండ గోపి, మద్దినేని వెంకటేశ్వర్లు, నన్నక నాగేశ్వరరావు, , తన్నీరు నరసింహారావు , ఆలస్యం శీను ,కోలేటి పెద్ద బ్రహ్మం, చిన్న బ్రహ్మం,భక్తులు భవాని దీక్ష మాలదారులు మరియు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## శబరిమల బాట పట్టిన షాద్‌నగర్ అయ్యప్ప స్వాములు

- కిషన్ నగర్ రోడ్డులోని వేద పాఠశాల దేవాలయంలో వైభవంగా ఇరుముడి కార్యక్రమం
- స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం



సి కే న్యూస్ షాద్ నగర్ :అక్టోబర్ 13: శ్రీ శ్రీ శ్రీ గురుబ్రహ్మ సతీషన్ నాయర్ గురుస్వామి ఆశీస్సులతో, శ్రీ శ్రీ సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణం, నియోజకవర్గ పరిధి నుంచి సుమారు 80 మంది అయ్యప్ప స్వాములు శబరిమల పాదయాత్రకు బయలుదేరారు. కిషన్ నగర్ రోడ్డులోని వేద పాఠశాల కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.శ్రీ రుద్ర ఆర్యనాథన్ గో సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇరుముడి కట్టుకున్న స్వాములు అయ్యప్ప నామస్మరణతో శబరిమల యాత్రకు శ్రీకారం చుట్టారు. భజనలు, స్వామివారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గురుస్వాముల మార్గదర్శకత్వంలో భక్తుల సమిష్టి సేవాభావంతో ఇరుముడి, భజన కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి.ఈ సందర్భంగా సత్యనారాయణ గురుస్వామి మాట్లాడుతూ, పవిత్రమైన శబరిమల పాదయాత్రకు దాతలుగా సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన స్వాములకు, భక్తులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి గద్వాల టౌన్ 24వ వార్డ్ చెందిన సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన బాలరాజు కు 39,000 రూపాయల చెక్కులను తెలుగు పేట బద్రి కు 19000, రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, మాజీ కౌన్సిలర్ శ్రీను ముదిరాజ్, నాయకులు సుదర్శన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందువాసి మృతుల కుటుంబాలకు న్యాయం చేయండి...

**యాదగిరి ఎమ్మెల్యే చెన్నారెడ్డి పాటిల్ మరియు డీస్పీ ను కలిసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : కర్ణాటక రాష్ట్రం యాదగిరి నియోజకవర్గం లో భారత్ మాలపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గట్టు. మండలం ఇందువాసి గ్రామానికి చెందిన ఇద్దరు ఏసేపు, నాగన్న లు మృత్యువాత పడగా మరికొంతమందికి గాయాలయ్యాయి. ఈ రోజు గ్రామస్తులు, కుటుంబ సభ్యులతో కలిసి ప్రమాదానికి గల కారణాలు మరియు మృతుల కుటుంబాలకు పరిహారం అందేలా యాదగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే చెన్నారెడ్డి పాటిల్ మరియు డిఎస్పి ని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతులంతా దినసరి కూలీలను వీరిని మానవత దృక్పథంతో ఆదుకోవాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కోరగా రెండు మూడు రోజుల్లో సంబంధిత కాంట్రాక్టర్ మరియు వాహన యజమానిని పిలిచి మాట్లాడుతానని, కచ్చితంగా మృతులు మరియు గాయపడిన వారి కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని యాదగిరి ఎమ్మెల్యే చన్నారెడ్డి పాటిల్ హామీ ఇచ్చారు.

అనంతరం రాయచూరు ప్రభుత్వ ఆసుపత్రి మరియు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కలిసి పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరారు ఏవైనా ఇబ్బందులు కలిగితే ఫోన్ ద్వారా నన్ను సంప్రదించాలని వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, మాజీ ఎంపీ విజమ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటర్ కమిటీ సభ్యులు కురుమన్న, నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, నారాయణరెడ్డి, రవి, సుధీర్ గౌడు, వీరన్న గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రాక్టర్ ఏ .పి .జె . అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు కు మీర్ గియాసోద్దీన్ ఎంపిక

అక్టోబర్ 13 సీ కే న్యూస్ చేగుంట :చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన మీర్ గియ్యసుద్దీన్ డ్రాక్టర్ ఏ పి జె అబ్దుల్ కలాం నేషనల్ అవార్డ్ 2026 కింద తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా నుండి ఎంపికైనట్లు సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. సామజిక సేవాలో, సాంఘిక సేవలో,విశిష్టత దేశ నిర్మాణానికి,వీరు చేస్తున్న విశేష కృషి, అసాధారణ నాయకత్వం, ప్రగాఢమైన అంకితభావానికి గుర్తింపుగా వారిని ఎంపిక చేసినట్టు, వారికి 2026 అక్టోబర్ 15 ఏ .పి .జె అబ్దుల్ కలామ్ పుట్టినరోజు నేషనల్ ఎక్సలెన్స్ అవార్డ్ 2026' అందజేస్తారని తెలిపారు.




## బిఆర్ఎస్ లో వర్గ పోరు లేదు..అంతా ఒకటే గూడు

- అధిష్టానం సూచన మేరకు అందరం కలిసి పార్టీ అభివృద్ధికి పని చేస్తాం
- పెంజర్ల మాజీ సర్పంచ్ వన్నం బాలరాజు



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ అక్టోబర్ 13:మా పార్టీ ఒక్కటే గూడు, ఒక్కటే నీడ అని,మా పార్టీలో ఎలాంటి వర్గ పోరు గానీ, విమర్శలు గానీ లేవని పెంజర్ల మాజీ సర్పంచ్ వన్నం బాలరాజు స్పష్టం చేశారు.మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెంజర్ల మాజీ సర్పంచ్ వన్నం బాలరాజు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ పై కేవలం మమ్మల్ని నిందించడానికే కాంగ్రెస్ నేతలు తప్పుడు వ్యాఖ్యలు చేస్తూ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ?ఇటీవల కాంగ్రెస్ నాయకులు కొన్ని ప్రెస్ మీట్‌లలో తప్పుడు వార్తలను ఫార్వర్డ్ చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని బాలరాజు ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన కొందరు నాయకులు తమ నాయకత్వంలో, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి వస్తే దానిపై నిరాధారమైన విమర్శలు చేస్తున్నారని విమర్శించారు.

పాముల రమేష్ చేరికపై స్పష్టత

సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్ గత పదేళ్లుగా పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా ఉన్నారని,ఆయన పార్టీ కోసమే కష్టపడ్డారని గుర్తుచేశారు.ఆయన మా అందరి కోరిక మేరకే బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చారని స్పష్టం చేశారు.అలాగే ప్రజల సేవకే ప్రాధాన్యం అని స్పష్టం చేశారు.తనకు ఎంతో రాజకీయ అనుభవం ఉందని, పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యమని పేర్కొన్నారు.

భారీగా చేరికలు!

ఈ సమావేశంలో అధికారికంగా 54 మంది సభ్యులు పార్టీలో చేరారని, రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని బాలరాజు వెల్లడించారు.?కాంగ్రెస్ నాయకులు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, పార్టీ అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్తామని ఆయన తేల్చిచెప్పారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు పాముల రమేష్, బ్యాగరి రాజు,కుమ్మరి పోచయ్య, వన్నం బీరయ్య, కందివనం నవీన్, వన్నం రవి, పాముల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ధ్వంసం హేయమైన చర్య



- దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలి
- షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 13 :మెదక్ జిల్లాలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం అత్యంత హేయమైన చర్య అని షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు పాల్పడిన దుండగులను ప్రభుత్వం వెంటనే గుర్తించి అరెస్టు చేయడంతో పాటు, చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని కరుణాకర్ పేర్కొన్నారు. భూస్వామ్య దోపిడీకి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడి బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో ఆత్మగౌరవ స్ఫూర్తిని నింపిన గొప్ప పోరాట యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు. అలాంటి మహనీయురాలి విగ్రహాన్ని ధ్వంసం చేయడం యావత్ తెలంగాణ సమాజాన్ని అవమానించడమేనని అన్నారు. మహనీయుల విగ్రహాలు కేవలం విగ్రహాలు మాత్రమే కావని, అవి సమాజానికి స్ఫూర్తినిచ్చే చరిత్రకు, త్యాగాలకు, పోరాటాలకు ప్రతీకలని తెలిపారు. ఇలాంటి ఘటనల ద్వారా మహనీయుల చరిత్రను చెరిపివేయలేరని, ప్రజల్లో వారిపై ఉన్న గౌరవాన్ని తగ్గించలేరని స్పష్టం చేశారు.రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని కోరారు. నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించడం ద్వారా ఇలాంటి చర్యలకు పాల్పడేవారికి గట్టి హెచ్చరిక పంపాలని షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ డిమాండ్ చేశారు.

## చైల్డ్ పోర్నోగ్రఫీపై పోలీసుల ప్రత్యేక నిఘా.. బోథ్ సర్కిల్ పరిధిలో నాలుగు కేసులు నమోదు

- వీడియోలు చూడటం, అప్‌లోడ్ చేయడం, షేర్ చేయడం చట్టరీత్యా నేరం
- బోథ్ సీఐ డి గురుస్వామి




సికె.న్యూస్. ప్రతినిధి..ఆదిలాబాద్ :చైల్డ్ పోర్నోగ్రఫీ వీడియోలు వీక్షించడం, సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం, షేర్ చేయడం వంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని బోథ్ సీఐ డి. గురుస్వామి హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర సైబర్ టీం సహకారంతో ఇలాంటి కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి, నిందితులను గుర్తించి కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. బోథ్ సర్కిల్ పరిధిలో ఇప్పటివరకు నాలుగు కేసులు నమోదు కాగా, బజార్హత్నూర్‌లో ముగ్గురిపై, బోథ్‌లో ఒకరిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.ప్రజలు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల ఆన్‌లైన్ వినియోగంపై పర్యవేక్షణ ఉంచాలని, ఇలాంటి ఘటనలు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## ఆ జగన్మాత కరుణాకటాక్షాలు ఎల్లపుడు అందరిపై ఉండాలి

- నందిగామ మండల కేంద్రంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో దుర్గమాత మండపంలో అన్న వితరణ పూజా కార్యక్రమం
- హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నందిగాం సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 13 :నందిగామ మండల కేంద్రంలో దుర్గామ్మ నవరాత్రి ఉత్సవాల్లో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం శివాజీయూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో ఎమ్మెల్సీ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఆ జగన్మాత కరుణాకటాక్షాలు అందరిపై సదా ఉండాలని ఆ తల్లి దివ్యమైన అభయహస్తం కొండంత అండగా నిలిచి,అందరి ఇంట్లో నిత్యం సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు వర్ధిల్లేలా దీవించాలని,ప్రతి కార్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేసే విధంగా ఎల్లప్పుడూ సర్వ శుభాలనే చేకూర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నందిగామ మాజీ సర్పంచ్ వంకాయల రామన్న,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు నాయకులు తుప్పుడు కృష్ణ, రేగొండ రంజిత్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి,తుప్పుడు శ్రీకాంత్,దేపల్లి సురేష్ గౌడ్,రేనా రమేష్,శ్రీశైలం, కిట్టు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు..

# వై చిన్ని కి మధిర స్విమ్మర్స్ చే ఘన సన్మానం

**మధిర స్విమర్స్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి చే ఘన సన్మాన కార్యక్రమం**

. మధిర అక్టోబర్ 13(సికె న్యూస్)ప్రతినిధి.మధిర ఖమ్మం జిల్లా నూతన ా+ఖీ సెక్రటరీగా వై చిన్ని మధిర మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ(ాణ) ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు ఖమ్మం జిల్లా నూతనూ+ఖీ సెక్రటరీగా ఎంపికైన సందర్భంగా ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది

.ఈ కార్యక్రమం ఉద్దేశించి మధిర మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ చెరుపల్లి శ్రీహరి మాట్లాడుతూ 2001లో ాజు గా అపాయింట్ అయ్యారని 2009 లో ాణ గా ప్రమోట్ అయ్యారని మధిర ఎర్రుపాలెం లో ఎక్కువగా సేవలందించారని మధిర మినీ స్టేడియం రావడానికి చాలా కష్టపడి పని చేశారని తదనంతరం మినీ స్టేడియానికి ఇన్చార్జిగా అవడం గొప్ప విషయం అని మధిర మండల గేమ్ సెక్రటరీగా బాగా ఆర్గనైజర్ గా పని చేశారని అంతేకాక మధిర జోన్ 3 మండలాలకు చిన్ని ఇన్చార్జిగా వ్యవహరించాలని ఆ సమయంలో ఎంతమంది విద్యార్థులు హాజరైన దాతలచే మంచి భోజనం ఏర్పాట్లను చేయించి మంచి గుర్తింపు పొందాడని మధిర మండల, జోనస్థాయిలలో జిల్లా లో బాలికల మరియు బాలుల కోకో గేమ్స్ లో ప్రథమ స్థానాలు తెచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు

బుస కోటేశ్వరరావు మరియు పిడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్కూల్ విద్యార్థులను రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో (మెడల్స్ )గుర్తింపు తెచ్చే విధంగా సేవలందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు

పల్లపోతుల ప్రసాదరావు చెరుకూరి కృష్ణారావు జంగా శ్రీనివాస్ రెడ్డి కొలగాని ప్రసాద్ ఆదూరి అబ్రహం తూములూరి రాజా వేలివెల శ్రీధర్ మహంకాళి వెంకట శ్రీనివాసరావు లింగంపల్లి అప్పారావు చల్లా సత్యనారాయణ రావూరి రాము శీలం శ్రీనివాసరెడ్డి గొల్లపల్లి శ్రీనివాసచారి పిల్లి నరసింహారావు కస్తాల సతీష్ వేముల నవీన్ యరమల కోటిరెడ్డి బొగ్గుల శ్రీనివాసరెడ్డి పి.డి షూ ల్యాండ్ పాషా షేక్ జానీ ఆలా ప్రసాద్ ఏలూరు దుర్గాప్రసాద్ వేమిరెడ్డి పిచ్చిరెడ్డి ఫైర్ నంబూరి మురళి శాఖమూడి బ్రహ్మయ్య ఎస్బిఐ రాజశేఖర్ రెడ్డి కొత్తూరు నరసింహారావు లింగాల శ్రీనివాస్ ఎం ప్రసాద్ జనగాం వెంకన్న వాసంశెట్టి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

. ఈ సందర్భంగా చిన్ని స్విమ్మింగ్ మిత్రులందరికీ అల్పాహారాన్ని అందించారు.





## మానవపాడు నారాయణపురం స్టేజీ సమీపంలో జాతీయ రహదారిపై ప్రమాదం,



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :మక్తల్ నుంచి అలంపూర్ ఆలయ దర్శనానికి వెళ్తుండగా కారు టైరు పేలి డివైడర్ ను ఢీకొట్టింది. కారులోని భార్యాభర్తలు అనిల్ కుమార్ (38), శిరీష (31), పిల్లలు వేదన్ (5), వినయ వాసిని (2) లకు గాయాలు - 5 ఏళ్ల చిన్నారి వేదన్ కు తీవ్ర గాయాలు - క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా కర్నూలు ఆసుపత్రికి తరలింపు.

## 3వ రోజు శ్రీ ధనలక్ష్మి దేవి అవతారంలో శ్రీ జములమ్మ అమ్మవారు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని మంగళవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు శ్రీ ధనలక్ష్మి దేవి అలంకరణ రూపంలో ఉన్న శ్రీ జములమ్మ అమ్మవారికి శ్రీ బి.యస్.కేశవ్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చన నిర్వహించి దర్శించుకోవడం జరిగింది.

## నూతన వస్త్రాల బహుకరణ కార్యక్రమానికి హాజరైన గురు ఫౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురు ప్రసాద్



మధిర అక్టోబర్ 13(సికె న్యూస్)ప్రతినిధి. మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం రామన్న పాలెం గ్రామంలో గుర్రాల బసివిరెడ్డి కుమార్తె మాధురి నూతన వస్త్రాలు బహుకరణ కార్యక్రమం నాకు హాజరైన సామాజిక వేత్త గురు ఫౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురుప్రసాద్, ఈ కార్యక్రమంలో వెల్లంకి బాబు రావు, శ్రీనివాస్ రెడ్డి, అంబెడ్కర్ తదితరులు తో కలిసి గురుప్రసాద్ హాజరై చిరంజీవి ని ఆశీర్వదించారు.

## కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేద కుటుంబాలకు కొండంత అండ





- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా నిరంతరం కృషి
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- రూ.30 లక్షల విలువ చేసే సంక్షేమ చెక్కుల పంపిణీ చేసిన చైర్పర్సన్

మధిర అక్టోబర్ 13(సికె న్యూస్)ప్రతినిధి.మధిర పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యమని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అన్నారు.మంగళవారం మధిర తహశిల్దార్ కార్యాలయంలో తహశిల్దార్ రాళ్లబండి రాంబాబుతో కలిసి ఆమె కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం 30 మంది లబ్ధిదారులకు, ఒక్కొక్కరికి రూ.1,00,116/- (ఒక లక్షా నూట పదహార్లు) చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ, ఆడబిడ్డల పెళ్లిళ్లకు తల్లిదండ్రులు అప్పులపాలు కాకూడదనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క ఆడబిడ్డ పెళ్లి ఆగిపోకూడదనేదే ఈ పథకాల ముఖ్య ఉద్దేశమన్నారు.మధిర శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో నియోజకవర్గంలో పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.లబ్ధిదారులందరూ ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, తలుపుల వెంకటేశ్వర్లు కౌన్సిలర్లు రమణ నాయక్, బెజ్జం రాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, కౌన్సిలర్ రమణ నాయక్,కౌన్సిలర్ బెజ్జం రాజు, కాంగ్రెస్ నాయకులు దోర్నాల వెంకట రవి,ఎర్రగుంట రమేష్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మధిర మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అధ్యక్షతన జరిగింది

మధిర అక్టోబర్ 13(సికె న్యూస్)ప్రతినిధి.మధిర మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ప్రధాన ఎజెండా కొన్ని ముఖ్యమైన అంశాలపై సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు సంబంధించి మార్కెట్ ఆదాయ, వ్యయలపై చర్చించడం జరిగింది. పాలకవర్గం టూర్ (వివిధ ప్రాంతాల పరిశీలన) పై చర్చించడం జరిగింది. ఎర్రుపాలెం మినీ మార్కెట్ యార్డ్ నందు రైతు బజార్లు ఏర్పాటు విషయంపై ఐమీా కి తెలియపరచవలసిందిగా సమావేశంలో చర్చించడం జరిగింది. తీవ్ర ఎలినోవా ప్రభావంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. మధిర మెయిన్ యార్డ్ నందు వారాంతపు సంతలు నిర్వహించేందుకు ఏర్పాటుపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఎర్రుపాలెం, మధిర, బోనకల్లు మండలాల్లో ఉచిత మెగా పశు వైద్య శిబిరాలను త్వరలోనే ఏర్పాటు చేసేందుకు కావలసిన ఏర్పాట్లు పై సమావేశంలో చర్చించడం జరిగింది.

మార్కెట్ కమిటీ సిబ్బందికి ప్రత్యేక డ్రెస్ కోడ్ ఏర్పాటు విషయంపై సమావేశంలో చర్చించడం జరిగింది.ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత మధిర ఏడిఏ గారు హాజరైనారు. అలాగే ఈ యసమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ సెక్రటరీ వీరాంజనేయులు సూపర్వైజర్ దినేష్ కుమార్, మార్కెట్ కమిటీ సిబ్బంది బాలాజీ, సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థివదేహాలకు నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం అల్లపాడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ సర్పంచు ప్రతాప్ గారి అత్త తుమ్మలబావి లక్ష్మీ మరియు గట్టు మండలం ఆలూరు గ్రామంలో ఆలూరు ప్రకాష్ గౌడ్ గారి తండ్రి ఆలూరు తిమ్మప్ప గౌడ్ మరియు గద్వాల పట్టణంలోని కుంటవీధి కాలనీలో టీచర్ కుంటల కామాక్షి అనారోగ్యములతో మృతి చెందారు.... విషయం తెలుసుకొని వారి స్వగృహాలకి వెళ్లి, వారి ప్రార్థివదేహాలకు పూలమాలవేసి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు....వీరి వెంట,రాజారెడ్డి,సర్పంచు సౌరప్ప, శ్రీనివాస్ గౌడ్,సి.కె.రంగన్న,చక్రిధర్ రెడ్డి,నరసప్ప, వెంకటేష్ నాయుడు, సోమశేఖర్ రెడ్డి,కుంట సాలన్న, జాంపల్లి భరత్ సింహారెడ్డి, సిద్ధి భాయ్ కిష్టన్న,కురవ లచ్చన్న,నాగరాజు,తిమ్మప్ప, రాము,రాముడు, మల్లికార్జున్, నరసింహులు,గోవిందు, వీరేష్ మరియు నాయకులు తదితరులు ఉన్నారు.....

## అఖిల భారత కిసాన్ సభ మహాసభలను జయప్రదం చేయాలి

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు**



మధిర అక్టోబర్ 13(సికె న్యూస్)ప్రతినిధి.మధిర లో రైతులు, వ్యవసాయ కూలీలు, చిన్న వ్యాపారుల ప్రయోజనాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిన అఖిల భారత కిసాన్ సభ మహాసభలను తెలంగాణలో విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు.మధిర బోడేపుడి భవన్‌లో జరిగిన సీపీఎం మధిర డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐదు రోజులపాటు జరిగే మహాసభల్లో చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. రైతుల అప్పుల భారం తగ్గించడం, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం, పంటలను రక్షించడం, రైతులపై వేధింపులను నివారించడం వంటి అంశాలపై తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని, మహాసభలను జయప్రదం చేయడానికి రైతులు, రైతు కుటుంబాల సభ్యులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్యాణం వెంకటేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, నాయకులు శీలం నరసింహారావు, దొండపాటి నాగేశ్వరరావు, బట్టు పురుషోత్తం, దివిలవేరయ్య, మందా సైదులు, పడకండి మురళి, మద్దాల ప్రభాకర్, మల్లారం మాజీ సర్పంచ్ మందడి ఉపేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## PRTUTS ప్రాతినిధ్యం మేరకు ఉపాధ్యాయులకు శిక్షణ కాలపు సంపాదిత సెలవు మంజూరు

**మండల విద్యాశాఖ అధికారి జన.శ్రీహరికి ధన్యవాదాలు తెలిపిన ా=ఖు యా నాయకులు**

మధిర అక్టోబర్ 13(సికె న్యూస్)ప్రతినిధి.ా=ఖుూ ఆధ్వర్యంలో మధిర మండల విద్యాశాఖ నందు పెండింగ్ లో ఉన్న సమస్యలపై ఇటీవల వినతి పత్రం అందించడం జరిగినది.

పెండింగ్ సమస్యలలో ప్రత్యేకంగా వేసవి సెలవుల్లో శిక్షణ కాలపు విషయమై వేగవంతంగా స్పందించి ఉపాధ్యాయులకు సంపాదిత సెలవు మంజూరు చేస్తూ సంబంధిత ఉత్తర్వులను మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి ఈరోజు విడుదల చేశారు.సకాలంలో ఉపాధ్యాయులకు సంపాదిత సెలవు మంజూరు చేసిన మండల విద్యాశాఖ అధికారి శ్రీ జన.శ్రీహరి కి ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ా=ఖుూ కార్యక్రమంలో పాల్గొన్న మండల శాఖ ప్రధాన కార్యదర్శిలు ఎష్ట్ర సత్యనారాయణ రెడ్డి, జూ సుధాకర్ జిల్లా బాధ్యులు, ఎష్ట్ర జ రవికుమార్, మండల బాధ్యులు మల్లెల శ్రీనివాస్,, తమ్మారపు శ్రీనివాస్ రావు,

## దేవి నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి: రూరల్ ఎస్సై విశ్వతేజ




మధిర అక్టోబర్ 13(సికె న్యూస్)ప్రతినిధి.మధిర మండలంలోని దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రూరల్ ఎస్సై విశ్వతేజ సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మైక్‌ల శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని, ప్రధాన రహదారులపై ట్రాఫిక్‌కు ఆటంకం లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని సూచించారు. బతుకమ్మ నిమజ్జనానికి చెరువులు, కాల్వల వద్దకు వెళ్లే మహిళలు అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు.

## సామినేని అప్పారావు పరామర్శించిన : జమ్ముల జితేందర్ రెడ్డి



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన దీ=ూ మండల నాయకులు సామినేని అప్పారావు బైపాస్ సర్జరీ చేయించుకున్న నేపథ్యంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి అప్పారావును కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో నిబద్ధత,కలిగిన వ్యక్తి అందరినీ మంచిగా పలకరిస్తూ సామాన్య వ్యక్తుగా ఉంటారు ఆయన తొరగా కోలుకోవాలని ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వైద్యుల సూచనలు పాటించాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సిపిఐ మండల సహాయ కార్యదర్శి మార్గం శ్రీను మండల కౌన్సిల్ సభ్యులు పదిలం వెంకటనరసయ్య తాళ్లూరి యాదగిరి కొత్తపల్లి రమేష్ షేక్ దస్తగిరి దామాల రవి తదితరులు పాల్గొన్నారు

## కొత్తపల్లి జశ్విక ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు.....

**చిన్నారికి ఆశీస్సులు అందజేసిన ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు....**

మధిర అక్టోబర్ 13(సికె న్యూస్)ప్రతినిధి.మధిర మండలం కృష్ణాపురం గ్రామ ఉపసర్పంచ్ కొత్తపల్లి నరసింహారావు, ఆదిలక్ష్మి దంపతుల కుమారుడు చందు-నందిని ల కుమార్తె జశ్విక అన్నప్రసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు. మంగళవారం పెనుగంచిప్రోలు కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆప్యాయంగా ఆశీర్వదించి, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య నాగేశ్వరరావు, ఆవుల కిరణ్, పోచేపల్లి రాంబాబు, పోచేపల్లి వెంకట్రావు, కొత్తపల్లి హనుమంతరావు, నల్లబోతుల నరేష్, నల్లబోతుల సాయి, కర్నాటి శ్రీనివాసరావు, పోచేపల్లి గోపి, కత్తి పుల్లారావు, కె.బాలాజీ ,ప్రదీప్, కె. సతీష్, దాసరి సతీష్, నల్లబోతుల నాని, కె. గౌతమ్, కనికంటి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ శ్రీ లక్ష్మీనరసింహ కాలనీ ఫేస్-1 లో ఘనంగా దేవి నవరాత్రుల ఉత్సవాలు

**ఛత్రపతి శివాజీ టీమ్ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**విజయవంతంగా ముగిసిన అన్నదాన కార్యక్రమం**

సి.కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ చంద్రపురి కాలనీ డివిజన్ శ్రీ లక్ష్మీనరసింహ కాలనీ ఫేస్-1 లో 'ఛత్రపతి శివాజీ టీమ్ యూత్' ఆధ్వర్యంలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు కనులవిందుగా దర్శనమిచ్చారు. లోకానికే ఆహారాన్ని ప్రసాదించే అన్నపూర్ణాదేవి అవతారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో అన్ని దానాలోకాల అన్నదానం గొప్పదని భారీ ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు ఆర్.సి. శ్రీకాంత్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు అలాగే ప్రముఖ జర్నలిస్టులు ఇంద్రపాల్, సత్యనారాయణ అంబాల, విష్ణు, దావత్ అరుణ్, అంబాల మల్లేష్ హాజరై అమ్మవారి ఆశీస్సులు పొంది, ప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమాలను మరియు మహా అన్నదానాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో.నిర్వహించడంలో భవాని మాల ధరించిన చంద్రయ్య, సుజాత, దత్తా, ప్రసన్న రావు, కనకలక్ష్మి, యశ్వంత్, ఆరుషి, సాయి, లక్ష్మి, శ్రీనివాస్, వెంకటేష్, మహేష్, సంతోష్, శ్యామల, చితారి, హరీష్, సురేష్, కమలాకర్, శ్రావణ్ తదితర కాలనీవాసులు, యూత్ సభ్యులు క్రియాశీలకంగా వ్యవహరించి సేవలు అందించారు. అమ్మవారి కృపతో కాలనీవాసులంతా అష్ట ఐశ్వర్యాలతో ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిల్లుతూ ఉత్సవాలు మూసే



వరకు ప్రతిరోజు పూజ కార్యక్రమాలుకొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.




# 'కల్కి-2' బోర్డులోకి నవంబర్‌లో సాయిపల్లవి?

ప్రభాస్, నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో రానున్న 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ 'కల్కి-2' చుట్టూ అభిమానుల ఎదురుచూపులు పెరుగుతున్నాయి. 2024లో వచ్చిన తొలిభాగం పాన్ ఇండియా స్థాయిలో హిట్టయ్యింది. జాతీయ చలనచిత్ర పురస్కారం కూడా గెలుచుకుంది. అయితే ప్రభాస్ ఇతర చిత్రాల కమిట్‌మెంట్ల కారణంగా సీక్వెల్ షూటింగ్ నెమ్మదిగా సాగుతోంది. ఈ చిత్రంనుంచి దీపిక పదుకొణె తప్పుకున్నారు. ఆమె స్థానంలో సాయిపల్లవిని తీసుకున్నారన్న వార్తలు వినిపంచాయి. అయితే చిత్ర బృందం ఈ ఎంపికను ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. దీపిక చేసిన సుమతి పాత్రనే ఆమె చేస్తారా? లేక కొత్త పాత్రా? అన్నది కూడా స్పష్టత రాలేదు. ముందుగా ఈ అక్టోబర్‌లోనే సాయిపల్లవి సెట్స్‌లో చేరతారని భావించారు. కానీ ఇప్పుడు ప్లాన్ మారినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె 'రామాయణ' (నవంబర్ 5 విడుదల)పై దృష్టి పెట్టారు. ఆ చిత్రం విడుదలయ్యాక, నవంబర్‌లో 'కల్కి-2' సెట్స్‌లోకి అడుగుపెడతారని సినీ వర్గాలు చెబుతున్నాయి. నాగ్ అశ్విన్ ఇటీవల మధ్య అక్టోబర్‌నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుందని చెప్పగా, ఈనెల 17 నుంచి హైదరాబాద్‌లో కీలక షెడ్యూల్ ప్లాన్ చేశారని, నవంబర్‌లో ముంబైలో అమితాబ్ బచ్చన్ సన్నివేశాలు చిత్రీకరిస్తారని నివేదికలు చెబుతున్నాయి. ప్రభాస్ డిసెంబర్ లేదా వచ్చే ఏడాది ఆరంభంలో డేట్స్ ఇస్తారని అంచనా. విడుదల 2028లో ఉండొచ్చని ప్రచారం ఉంది. ఈ వివరాలపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.




# చరణ్-సుకుమార్ 'ఆర్సీ17':
## కొత్త లుక్, కొత్త హీరోయిన్?

'పెద్ది' తర్వాత విరామం తీసుకున్న రామ్‌చరణ్, సుకుమార్ దర్శకత్వంలో రానున్న 'ఆర్సీ17' కోసం సిద్ధమవుతున్నారు. ఇటీవల చేతి మణికట్టుకు శస్త్రచికిత్స చేయించుకుని కోలుకున్న ఆయన, ఈ చిత్రంలో కొత్త లుక్ కోసం బరువు తగ్గే పనిలో ఉన్నారు, ప్రత్యేక డైట్, వ్యాయామాలు పాటిస్తున్నారని సమాచారం. సుకుమార్ ఫైనల్ స్క్రిప్ట్ సిద్ధం చేయగా, ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయి. దసరా సందర్భంగా ఈనెల 20న హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో చిత్రాన్ని ప్రారంభించి, డిసెంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలుపెట్టేందుకు బృందం సన్నాహాలు చేస్తోంది. ప్రారంభ తేదీపై కొన్ని నివేదికల్లో భిన్న సమాచారం ఉంది. హీరోయిన్‌గా 'ధురంధర్' ఫేమ్ సారా అర్జున్ ఖరారయ్యారన్న వార్తలు వినిపిస్తున్నాయి. సుకుమార్ చెప్పిన కథనచ్చి ఆమె వెంటనే ఓకే చెప్పారని సమాచారం. అయితే ఆమె పేరు గతంలోనూ వినిపించింది, మేకర్స్ నుంచి అధికారిక స్పష్టత లేదు; మరో నటి రుక్మిణి వసంత్ పేరూ ప్రచారంలో ఉంది. సంగీత దర్శకుడిపై కూడా చర్చ కొనసాగుతోంది. అనిరుధ్ లేదా శాశ్వత్ సచ్‌దేవ్ పేర్లు వినిపిస్తుండగా, ఇంతకుముందు దేవిశ్రీ ప్రసాద్ పేరు కూడా ప్రచారంలో ఉంది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ కలిసి భారీ బడ్జెట్‌తో నిర్మించే ఈ చిత్రంపై ఇంకా అధికారిక ప్రకటనలు రావాల్సి ఉంది.





# శ్రీవారి సన్నిధిలో 'రణబాలి' జంట..

సినీ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న దంపతులు మంగళవారం వేకువజామున తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సుప్రభాత సేవలో పాల్గొన్న వీరు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి వెళ్లి మూలవిరాట్‌ను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. విజయ్ తెల్లని పట్టు కుర్తా, ధోవతిలో, రష్మిక పసుపు రంగు పట్టు చీరలో సంప్రదాయ వస్త్రధారణలో కనిపించారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వీరికి ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం నుంచి బయటకు వచ్చాక అభిమానులు ఫొటోలు, ఆటోగ్రాఫ్‌ల కోసం చుట్టుముట్టగా, భద్రతా సిబ్బంది వారిని గోల్ఫ్ కార్ట్ వద్దకు తీసుకెళ్లారు. పెళ్లయ్యాక విజయ్-రష్మిక జంటగా నటించిన తొలి చిత్రం 'రణబాలి' విజయదశమి కానుకగా ఈ 16న విడుదల కానుంది. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన చారిత్రక యాక్షన్ డ్రామాలో విజయ్ యోధుడు సింగనమల బొబ్బిలి రణబాలిగా, రష్మిక జయమ్మగా కనిపిస్తారు. చిత్ర ప్రచారంలో భాగంగా సోమవారం చెన్నైలో సందడి చేసిన ఈ జంట, తమిళనాడు ముఖ్యమంత్రి, నటుడు విజయ్‌ను కూడా కలిశారు. విడుదలకు ముందు స్వామివారి ఆశీస్సులు తీసుకునేందుకే తిరుమల వచ్చారని సమాచారం.

# ఆయ్' దర్శకుడితో వరుణ్ తేజ్?



గీతా ఆర్ట్స్ (జీఏ2 పిక్చర్స్) బ్యానర్‌లో చిన్న సినిమాగా వచ్చి ఘన విజయం సాధించిన 'ఆయ్'తో దర్శకుడు అంజి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఆయన తన తదుపరి సినిమా కథ సిద్ధం చేసి, మెగా హీరో వరుణ్ తేజ్‌కు వినిపించారని, కథ నచ్చి వరుణ్ పచ్చజెండా ఊపారని ఫిలింనగర్ వర్గాల్లో వినిపిస్తోంది. ఇది ఒక విలేజ్ బ్యాక్‌డ్రాప్ కథ. 'ఆయ్'లాగే గ్రామీణ వాతావరణంలో పూర్తి వినోదం పంచుతూ నవ్వులు పూయించేలా ఉంటుందని టాక్. ఇదే కథను ముందు నితిన్‌కు చెప్పగా ఆయన ఓకే చేశారని అప్పట్లో ప్రచారం జరిగిందని, కానీ ఆ కాంబినేషన్ సెట్ కాలేదని అంటున్నారు. అయితే కొన్ని నివేదికలు మాత్రం నితిన్ తన సొంత బ్యానర్‌లో అంజి దర్శకత్వంలో సినిమా చేసే విషయమై చర్చల్లో ఉన్నారని చెబుతున్నాయి, కాబట్టి దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్‌ను నిహారిక కొణిదెల తన ప్రొడక్షన్ హౌస్‌లో నిర్మించనున్నారన్న వార్తలూ చక్కర్లు కొడుతున్నాయి. నిహారిక ఇప్పటికే వరుణ్‌తో 'భారీ' అనే స్పోర్ట్స్ డ్రామా నిర్మిస్తున్నారు. 'కొరియన్ కనకరాజు'తో తిరిగి వచ్చిన వరుణ్, ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. త్వరలోనే ఈ కాంబినేషన్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.



# ఆది..
# 'దైవ రహస్యం'..

డైలాగ్ కింగ్ సాయికుమార్ తనయుడు ఆది సాయికుమార్, కెరీర్ ఆరంభంలో లవ్ స్టోరీలతో విజయాలు అందుకుని, తర్వాత కొన్నాళ్లు సరైన హిట్లు లేక రూట్ మార్చారు. 'శంబాల' అనే మిస్టిక్ థ్రిల్లర్‌తో బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించి కెరీర్‌కు బూస్ట్ అందుకున్నాడు. ఇప్పుడు అదే విజయం ఇచ్చిన ఊపుతో, అదే జానర్‌లో మరో భారీ చిత్రానికి సిద్ధమయ్యారు. త్రిశూల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రశాంత్ జి రుద్రప్ప నిర్మిస్తున్న చిత్రానికి నవరసన్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆది కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ 'దైవ రహస్య' థ్రిల్లర్‌ను తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల చేయనున్నారు.

విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్‌లో దట్టమైన అడవి మధ్య పురాతన పూజాస్థలం, వెలుగుతున్న నూనె దీపాలు, త్రిశూలాన్ని చుట్టుకుని పడగ విప్పిన నాగుపాము దృశ్యాలు అంచనాలను పెంచుతున్నాయి. 'కాంతార' ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. టైటిల్, నటీనటులు, సాంకేతిక వివరాలు ఇంకా గోప్యంగా ఉన్నాయి; మరిన్ని వివరాలను దసరా రోజైన అక్టోబర్ 20న ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు. శక్తివంతమైన దైవ రహస్యం, ఊహించని ట్విస్టులు ప్రధాన ఆకర్షణగా ఉంటాయని సమాచారం.



# నన్ను కొట్టొద్దు.. కాల్చొద్దు!'
## 'జైలర్ 2'కు మిథున్ కండిషన్

రజనీకాంత్ 'జైలర్ 2'తో అక్టోబర్ 15న ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ చిత్రంలో నటించడానికి బాలీవుడ్ సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి ఒక సరదా షరతు పెట్టారట: తన పాత్రను హీరో కొట్టకూడదు, కాల్చకూడదు! ఇటీవలి 'జైలర్ 2 సూపర్ షో'లో రజనీకాంతే ఈ విషయం చెప్పారు. చిత్ర బృందం మిథున్‌ను సంప్రదించినప్పుడు, తన పాత్ర గురించి వివరాలు అడిగి, "విలన్ అయితే దెబ్బలు తినాలా? నన్ను కొట్టే సన్నివేశాలుంటే చేయను" అన్నారట. తర్వాత వేవ్స్ సమ్మిట్‌లో ఇద్దరి మధ్య ఈ సినిమా చర్చకు వచ్చినప్పుడు, రజనీ అడిగితే నటిస్తానని చెబుతూనే అదే షరతు పునరుద్ఘాటించారు. ఆ షరతును దర్శకుడు నెల్సన్‌తో మాట్లాడి చెబుతానని రజనీ బదులిచ్చారు, అది మిథున్ సరదాగా అన్నదేనని తనకు అనిపించిందని కూడా చెప్పారు. నెల్సన్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ నిర్మించిన ఈ చిత్రంలో మోహన్‌లాల్, రమ్యకృష్ణ, విద్యాబాలన్, ఎస్.జె. సూర్య తదితరులు నటించారు. హిందీ వెర్షన్ విడుదల ఆలస్యమవుతుందన్న వార్తలను మేకర్స్ ఖండించారు; అక్కడా షెడ్యూల్ ప్రకారం 15నే విడుదలవుతుందని స్పష్టం చేసి, అధికారిక సమాచారాన్నే షేర్ చేయాలని కోరారు. అడ్వాన్స్ బుకింగ్స్‌లోనూ జోరు కనిపిస్తోంది; బుక్‌మైషోలోనే 6 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడయ్యాయి.